కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న నాయకులు, రైతులు

ఎవరి ధీమా వారిదే..!

- కొనసాగుతున్న సర్వేలు
- మంత్రాలయంపై వైసిపి, టిడిపి గురి

ప్రజాశక్తి - కౌతాళం

మంత్రాలయం నియోజకవర్గంలో వైసిపి, టిడిపి మధ్య బలమైన పోటీ ఉంటుందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. వైసిపి నుంచి బరిలోకి దిగి నాలుగోసారి విజయం సాధిస్తామని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ధీమాగా ఉన్నారు. టిడిపి నుంచి ఈసారి ఎలాగైనా గెలుస్తామని టిడిపి ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో బిసిలు అధికంగా ఉన్నారు. బిసిలకు ఇవ్వాలనే డిమాండ్ ఉన్నా అన్ని మండలాల్లో తిక్కారెడ్డికి పరిస్థితి అనుకూలంగా ఉందంటున్నారు. ఎవరికి వారు సర్వేలు ముమ్మరం చేశారు. అధికార, ప్రతిపక్షపార్టీల అభ్యర్థులు ఖరారయ్యాక గెలుపెవరిదనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అధికారపార్టీపై ఉన్న వ్యతిరేకత మాకే అనుకూలమని టిడిపి నేతలు ధీమాగా ఉన్నారు. జగనన్న సంక్షేమ పథకాలతో మాకే అనుకూలమని వైసిపి నేతలంటున్నారు.

జిల్లాలోని మంత్రాలయం నియోజకవర్గంలో రాజకీయం ప్రచారం ఊపందుకుంది. రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ వైసిపి, టిడిపి రాష్ట్ర అధినేతలు వివిధ నియోజకవర్గాల్లోని రాజకీయ పరిణామాలను అంచనా వేయడానికి సర్వేలు చేయిస్తున్నారు.

నాలుగోసారి విజయం వరించేనా?..

వైసిపి మంత్రాలయం అభ్యర్థిగా ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి హ్యాట్రిక్ విజయంతో నాలుగో సారీ బరిలో నిలవడానికి సిద్ధంగా ఉన్నారు. 'గడపగడపకు మన ప్రభుత్వం'తో పాటు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. 'నాలుగో సారీ విజయం నాదే' అని వైసిపి నాయకుల్లో, కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతూ ముందుకు సాగుతున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు విజయాన్ని అందిస్తామంటున్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో రాంపురం రెడ్డి సోదరులు ప్రజలతో మమేకం అవుతూ పర్యటనలు ముమ్మరం చేశారు. 2014, 2019 ఎన్నికల్లో వైసిపి నుంచి బాల నాగిరెడ్డి, టిడిపి నుంచి తిక్కారెడ్డి పోటీ చేశారు. రెండు సార్లు కూడా తిక్కారెడ్డిపై బాలనాగిరెడ్డి విజయం సాధించారు.

పోటీకి సిద్ధమవుతున్న తిక్కారెడ్డి...

రానున్న 2024 ఎన్నికల్లో టిడిపి తరపున మరోసారి తిక్కారెడ్డి పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. మంత్రాలయం టికెట్ తనకే వస్తుందని ధీమాతో ఉన్నారు. నారా లోకేష్ 'యువగళం' పాదయాత్రలో జన సమీకరణ చేసి రాష్ట్ర నాయకులను ఆకర్షించారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు జైలుకు వెళ్లినప్పుడు నియోజకవర్గంలో అన్ని సామాజిక వర్గాలతో కలిసి నిరంతరం నిరసన కార్యక్రమాలు కొనసాగించారు. పార్టీ కార్యక్రమాలు ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ ప్రజల్లో దూసుకుపోతున్నారు. ఈసారి టిడిపి తరపున బిసి సామాజిక వర్గం నుంచి టికెట్ ఆశిస్తున్నారు. గతంలో ఇక్కడ పర్యటనకు వచ్చినప్పుడు మంత్రాలయం టికెట్ బిసిలకు కేటాయిస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని బిసి నాయకులు చెబుకుంటున్నారు. మాధవరం రామిరెడ్డి కుమారులు రాఘవేంద్ర రెడ్డి, రామకృష్ణారెడ్డి కుటుంబం తమ అనుచరులతో కలిసి ఇటీవల చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో వైసిపి నుంచి టిడిపిలో చేరారు. నియోజకవర్గంలో అత్యధికంగా బిసి ఓట్లు ఉండడంతో వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు గోతులదొడ్డి ఉల్లిగయ్యతోపాటు మాధవరం రామిరెడ్డి కుమారుడు రాఘవేంద్ర రెడ్డి టిడిపి టికెట్ ఆశిస్తున్నారు. కౌతాళం మండలంలో రైతు బాంధవునిగా పేరుపొందిన మరో నాయకులు, మండల మాజీ అధ్యక్షులు చందా ఖాన్ సోదరుడు, ఎల్ఎల్‌సి నీటి పరిరక్షణ కమిటీ సభ్యులు, దూదేకుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు సాయిబాబా కూడా టిడిపి టికెట్‌ను ఆశిస్తున్నారు. ఫిబ్రవరి రెండో వారంలో అభ్యర్థులను ప్రకటిస్తామని అధిష్టానం పేర్కొనడంతో మంత్రాలయం టిడిపి టికెట్ ఆశిస్తున్న నాయకుల్లో టెన్షన్ మొదలైంది. ఎవరి టెన్షన్ ఎలా ఉన్నా...నియోజకవర్గంలో అందరితో కలిసిపోయే సామర్థ్యం తిక్కారెడ్డికే ఉందని చర్చ జరుగుతోంది. బిసి సామాజిక వర్గం బలంగా ఉన్నా ఒక్కొక్కరు ఒక్కో మండలానికి, రెండు మండలాలకు మాత్రమే ప్రభావం చూపే పరిస్థితి ఉంది. అన్ని మండలాల్లో పట్టు ఉన్న అభ్యర్థి తిక్కారెడ్డి వైపు అధిష్టానం అనుకూలంగా ఉన్నట్లు చర్చనడుస్తోంది. వైసిపి ప్రభుత్వంపై ఉద్యోగ, ఉపాధ్యాయులపై ఉన్న వ్యతిరేకత టిడిపికి అనుకూలిస్తుందని అనుకుంటున్నారు. నోటిఫికేషన్ వచ్చి అభ్యర్థులు ఖరారయ్యే నాటికి పరిస్థితి ఎలా ఉంటుందో చూడాలి.

మంత్రివర్గ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

- ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం భూముల సేకరణకు మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ, భూ నిర్వాసితుల కమిటీ నాయకులు బి.నాగన్న డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ఉయ్యాలవాడ గ్రామ రైతులు ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను కలిసి జి.రామకృష్ణ, బి.నాగన్న, రైతులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ రైతుల నిర్ణయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని పేర్కొన్నారు. రామకృష్ణ, నాగన్న మాట్లాడుతూ వెంటనే భూముల సేకరణకు తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పరిశ్రమల హబ్ పేరుతో రైతుల నుండి తీసుకున్న భూములకు ఇప్పటివరకు పరిహారం ఇవ్వలేదన్నారు. భూములు పోయిన రైతుల పిల్లలకు స్థానికంగా చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి రైతులను యువతను మోసగించారని విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈ మధ్యకాలంలో ఉయ్యాలవాడ గ్రామంలో సోలార్ ప్లాంట్ నిర్మాణం చేపడుతామని క్యాబినెట్ తీర్మానం చేసిందన్నారు. ఈ భూములలో వందలాది మంది రైతులు మామిడి తోటలు, పూల తోటలు, వివిధ రకాల పంటలు వేసుకుంటూ జీవనం పొందుతున్నారన్నారు. బోరు బావులు ఉన్నాయని, మంచి పంటలు పండిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే డిఆర్‌డిఒ పేరుతో ఆ గ్రామంలో ప్రభుత్వ ప్రైవేటు భూములు తీసుకున్నారని, మళ్లీ ఇప్పుడు సోలార్ ప్లాంటుతో ఉన్న భూములు తీసుకుంటే అక్కడ పశువులకు, గొర్లకు మేత లేక ఇబ్బందులకు గురవుతారన్నారన్నారు. దీనివల్ల ఊరంతా ఖాళీ చేసి సుదూర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామ రైతులు సుబ్బరాయుడు, హుస్సేన్, మహబూబ్ బాషా, వెంకటరమణ, రామకృష్ణ, తిరుపతయ్య, శ్రీరాములు, వేణుగోపాల్, బ్రహ్మాచారి, సుబ్బలక్ష్మమ్మ సరస్వతి, మధు, శకూన్‌బి, శ్రీనివాసులు , పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

షరాఫ్ బజార్ అంగళ్లను తెరిపించాలి

- పార్కింగ్ స్థలం భూచితో 30 నెలలు మూత
- అంగళ్ల యజమానుల ధర్నాకు పిపిఎస్ఎస్ సంఘీభావం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు కార్పొరేషన్ కమిషనర్‌గా బాలాజీ ఉన్న సందర్భంలో షరాఫ్ బజార్‌కు పార్కింగ్ స్థలం లేదని 110 షాపులను సీజ్ చేశారు. సీజ్ చేసి 30 నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోలేదు. అధికారుల చుట్టూ తిరిగి విసిగివేసారి సోమవారం షరాఫ్ బజార్ అంగళ్ళ యజమానులు కర్నూలు నగరపాలక సంస్థ కార్యాలయం ముందు షరాఫ్ బజార్ హౌసింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు కామిశెట్టిగురువయ్య ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా కామిశెట్టి గురవయ్య మాట్లాడుతూ తాము గహాలకు అనుమతులు తీసుకొని , ఆ గృహంలోనే చిన్న చిన్న భాగాలుగా విభజించుకొని చాలామంది పేద కుటుంబాల వారు బంగారు నగల పనులు చేస్తూ జీవనం గడిపేవారమని తెలిపారు. మా షాపులకు పార్కింగ్ స్థలం లేదని చిన్న కారణం చేత మాషాపులను ముందస్తుగా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా సీజ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్ బంక్ పక్కన 25 సెంట్ల స్థలాన్ని కూడా పార్కింగ్‌కు ఇచ్చామని తెలిపారు. అయినా ఇంతవరకు మా షాపులను తెరవకుండా అలాగే ఉంచడం వల్ల కంసాలి వృత్తిపై ఆధారపడి జీవించే వారందరూ జీవనోపాధి లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మాసమస్యను గుర్తించి వెంటనే షాపులను తెరిపించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. వారు చేస్తున్న ధర్నా కార్యక్రమానికి పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇరిగినేని.పుల్లారెడ్డి మద్దతును తెలిపారు. ఆయన మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యానికి ఈ సంఘటన అద్దం పడుతుందని చెప్పారు. అనంతరం జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో కమిషనర్‌ను కలిసి వినతి పత్రాన్ని సొసైటీ ఆధ్వర్యంలో నాయకులు అందజేశారు. షరాఫ్ బజార్ నాయకులు వెంకటరమణ, శ్రీహరి, వై.రమేష్. శేష పని, జయంతి, శ్రీరామ్, కె.జగదీష్, జూటూరు రమణ, ఇ. శ్రీనివాస్, శ్రీను, రాఘవేంద్ర, బి.రమణ, రాము, జయంతి, శ్రీరాములు, సలావుద్దీన్, ప్రమోద్, రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న పుల్లారెడ్డి

పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలి

- కలెక్టర్ డాక్టర్ జి.సృజన

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

నులిపురుగుల నివారణకు పిల్లలకు ఇచ్చే ఒక్క అల్బెండజోల్ మాత్ర వారి బాల్యాన్ని పదిలంగా ఉంచుతోందని అందుకుగాను తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆదేశించారు. సోమవారం నులిపురుగుల నివారణకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య ఆవిష్కరించారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు (ప్రభుత్వ , ప్రైవేటు), జూనియర్ కళాశాలు, ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్న సుమారు 6,08,249 మంది చిన్నారులు, విద్యార్థులకు నులి పురుగు నివారణ మాత్రలు (అల్బెండజోల్) అందజేయాలన్నారు. 1సం. నుండి 2సం.లు ఉన్న చిన్నారులకు భోజనం తరువాత అల్బెండజోల్ సగం మాత్ర, 3సం.ల నుండి 19సంవత్సరాల విద్యార్థులకు అల్బెండజోల్ ఒక మాత్ర భోజనం అనంతరం అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిఆర్ఒ కె.మధుసూదన్ రావు, డిఎంహెచ్ఒ డాక్టర్ రామగిడ్డయ్య, ఆర్‌బిఎస్‌కె కో-ఆర్డినేటర్ డాక్టర్‌హేమలత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్పందనలో కలెక్టర్ అర్జీలు స్వీకరణ

కలెక్టరేట్ సమావేశ భవనంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన బాధితుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సమస్యలన్నిటినీ త్వరగా పరిష్కరించాలని అక్కడ ఉన్నటువంటి అధికారులను ఆదేశించారు. జెసి నారపురెడ్డి మౌర్య, డిఆర్ఒ మధుసూదన్ రావు పాల్గొన్నారు.

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, అధికారులు

శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి

- బాధ్యతలు స్వీకరించిన డిఐజి విజయరావు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

న్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రత్యేక దృష్టిని సారిస్తామన్నామని కర్నూలు రేంజ్ నూతన డిఐజి సిహెచ్.విజయరావు అన్నారు. సోమవారం కర్నూలు బి క్యాంపు లోని డిఐజి కార్యాలయంలో ఆయన బాధ్యతలను స్వీకరించారు. ఈ మేరకు ఆయన పోలీసుల మంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయనకు పూర్ణకుంభం, మేళతాళాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన బాధ్యతలు స్వీకరిస్తూ తొలి సంతకాన్ని రికార్డుల్లో నమోదు చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి స్వీట్లు పంచుకొని వేడుక చేసుకున్నారు. మతసామరస్యాన్ని ప్రతిబింబించేలా హిందూ ముస్లిం క్రిస్టియన్ మత పెద్దలు ప్రార్థనలు నిర్వహించారు. ఆయన తన చాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రత్యేక దృష్టిని సారిస్తామన్నారు. పోలీస్ శాఖలో అన్ని విభాగాలను సమన్వయం చేసుకొని సమిష్టిగా ముందుకు సాగుతామన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న డిఐజి విజయరావు

డిఐజికి ఢిల్లీ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ అభినందనలు

కర్నూలు రేంజ్ నూతన డిఐజి గా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్.విజయ్ రావుకు ఢిల్లీ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కె. పరమేష్ సోమవారం డిజిపి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు ఎలిపారు.

టిడిపిలో చేరిన పెద్దపాడు గ్రామస్తులతో గౌరుదంపతులు, చంద్రకళాధర్‌రెడ్డి

టిడిపిలో చేరిన పెద్దపాడు గ్రామస్తులు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కల్లూరు అర్బన్ 36వ వార్డ్ పెద్దపాడు గ్రామానికి చెందిన గాలి రెడ్డి చక్రపాణి రెడ్డి, గాలి రెడ్డి లక్ష్మిరెడ్డి, గాలిరెడ్డి పరిధి రెడ్డి, గౌరుచరిత, వెంకట రెడ్డి దంపతుల సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి టిడిపి కండువాలు కప్పి గౌరు దంపతులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పెద్దపాడు నాయకులు చంద్రకళాధర్ రెడ్డి, కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి,పర్ల ఎంపిటిసి మేకల శేషన్న, మాజీ ఎంపిపి బాల వెంకటేశ్వర రెడ్డి, టిడిపి కల్లూరు రూరల్ అధ్యక్షులు బి.రామాంజనేయులు పాల్గొన్నారు.

చేపల వేలం టెండర్‌ను రద్దుచేయాలి

పత్తికొండ ఆర్‌డిఒ రామలక్ష్మికి పందికోన ప్రజల వినతి

ప్రజాశక్తి-పత్తికొండ : పత్తికొండ మండలం పందికోన గ్రామంలో ప్రతి ఏటా పందికోన రిజర్వాయర్‌లో చేపల వేలం పాటను ఫిబ్రవరి మాసంలో నిర్వహిస్తారు. గత వారం క్రితం గ్రామంలో ఎవరికి తెలియకుండా మత్స్యశాఖ, కాంట్రాక్టు కుమ్మక్కై చేపల వేలం పాట నిర్వహించారని పత్తికొండ ఆర్‌డిఒ రామలక్ష్మికి గ్రామస్తులు సోమవారం మొరపెట్టుకున్నారు. ఆర్‌డిఒ రామలక్ష్మి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తీసుకొని చేపల వేలంపాటను రీ టెండర్ నిర్వహిస్తామని తెలిపారు. పందికొన గ్రామస్తులు జటంగి రాజు, మునిస్వామి, మల్లికార్జున యాదవ్, రామానాయుడు, బాలకృష్ణ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్, ఎస్ఐ

ప్రజాశక్తి- సి బెళగల్

సి బెళగల్ మండల తహశీల్దార్‌గా డాక్టర్ అనుపమ, ఎస్ఐగా తిమ్మారెడ్డి సోమవారం సిబ్బంది సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల వేళ బదిలీలు తప్పనిసరి అని బాధ్యతాయుతంగా పనిచేస్తామని మీడియా సమక్షంలో వారు విడివిడిగా పేర్కొన్నారు.

తహశీల్దార్ అనుపమ, - ఎస్ ఐ తిమ్మారెడ్డి

ఉద్యోగ భద్రత కల్పించాలి

కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

మధ్యాహ్నం భోజనం పథకంలో పనిచేసే కార్మికులకు ఉద్యోగభద్రత కల్పించాలని, రూ. పదివేలు వేతనం ఇవ్వాలని ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీవాణి డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఉద్యోగభద్రత కల్పించాలని, రూ.10వేల జీతం ఇవ్వాలని, రాజకీయ వేధింపులు ఆపాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ ధర్నాలో రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీవాణి , జిల్లా కోశాధికారి లీలావతి, సిఐటియు జిల్లా కార్యదర్శి జె. నాగేశ్వరరావు మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పాదయాత్రల సందర్భంగా రూ.పదివేల వేతనం ఇస్తానని హామీ ఇచ్చారన్నారు.ఆ హామీ అమలు చేయ లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ పెంచకుండా బడ్జెట్ ప్రతి సంవత్సరం తగ్గిస్తున్నదన్నారు. వాటి వల్ల వర్కర్స్ కు వేతనాలు బిల్లులు సకాలంలో పడనందున వర్కర్స్ అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగనన్న గోరుముద్ద పౌష్టికాహారాన్ని అందించాలంటే ప్రతి విద్యార్థికి రూ.20 రూపాయల మెనూ చార్జీ ఇవ్వాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. తక్షణమే తనిఖీల వ్యవస్థను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం డిఇఒకు ఫోన్ ద్వారా తమ సమస్యలను విన్నవించారు. ఈ సమస్యలపై మంగళవారం సమీక్షిస్తానని డిఇఒ హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ధర్నాలో లక్ష్మీదేవి, లచ్చమ్మ, లీలావతి, అనసూయమ్మ, సరోజమ్మ, హైమావతి, దేవమ్మ, రజియా, అత్తరు ఉన్నిసా డబ్బ్యా లలిత, పార్వతి, పద్మ, ఉరుకుందమ్మా, మారెప్ప, ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

పెండింగ్ ఆర్థిక బకాయిలను చెల్లించాలి

ఎపిఎన్‌జిఒల సంఘం జిల్లాఅధ్యక్షులు వెంగల్ రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగులో ఉన్న ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ , ఎపిఎన్‌జిఒల జిల్లా చైర్మన్ వెంగల్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 11వ పి ఆర్‌సికి సంబంధించిన బకాయిలను చెల్లించలేదన్నారు. ఎపిజిఎల్ఐ, జిపిఎఫ్ వంటి బకాయిలను కూడా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా సిఎం జగన్మోహన్ రెడ్డి సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఉద్యోగుల ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ ఆర్థిక బకాయిల విడుదలకు ఐక్య కార్యచరణ ఉద్యమానికి సిద్ధమవుతామనిపేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జవహర్ లాల్, ఎపి ఎన్‌జిఒ సంఘం నగర అధ్యక్షులు కాశన్న, జిల్లా నాయకులు మధు కృష్ణుడు ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వెల్దుర్తి తహశీల్దారుగా అనంత ఆచారి

ప్రజాశక్తి- వెల్దుర్తి : వెల్దుర్తి మండల తహశీల్దార్‌గా అనంత ఆచారి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతపురం నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తహశీల్దార్ శివ రాముడు ఎన్నికల బదిలీపై చిత్తూరు జిల్లా పూతలపట్టుకు వెళ్లారు.

బాధ్యతలు స్వీకరించిన కర్నూలు ఆర్‌డిఒ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు రెవెన్యూ డివిజనల్ అధికారిగా శేషిరెడ్డి ఆర్‌డిఒ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజనను, జెసి మౌర్యను, డిఆర్‌ఒను ఆర్‌డిఒ మర్యాదపూర్వకంగా కలిశారు.

కర్నూలులో టెన్త్ ప్రజ్ఞా పరీక్ష

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఎస్ఎఫ్ఐ కర్నూలు నగర కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభ పరీక్షను నిర్వహించారు. సోమవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ప్రశ్నాపత్రాలు విడుదల చేశారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రవికుమార్ , నవీన్‌పాటి, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి సాయి ఉదయ్ మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ మోడల్ టెస్ట్ పరీక్ష ద్వారా చాలా రకాలుగా ఉపయోగ పడుతుందన్నారు. విద్యార్థులు భయాందోళనకు గురి కాకుండా, మానసికంగా ఒత్తిడి గురి కాకుండా విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలను ముందుగానే ఈ విధంగా ప్రతిభ ఎగ్జామ్ రాయడం ద్వారా విద్యార్థులకు ఉన్న భయాలను పోగొట్టి వారికి చాలా వరకు ఉపయోగపడుతుందన్నారు. ఈ ఎగ్జామ్ ద్వారా పాలిసెట్ రాసే విద్యార్థులకు చాలా వరకు ఉపయోగ ఉంటుందన్నారు. విద్యార్థులు ఎంతవరకు చదువుకున్నారని అవగాహన కూడా ఉంటుందన్నారు. విద్యార్థులు సమయపాలన పాటించడంలో కూడా ఎగ్జామ్ దోహదపడుతుందన్నారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం విద్యార్థుల ఎదుగుదల కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఎస్ఎఫ్ఐ కర్నూలు నగర కమిటీ సభ్యులు అబ్బు ,ఆర్యన్ , మల్లేష్ , యోగి, అమీర్ , యువరాజ్ , కార్యకర్తలు హేమంత్ గ్రీష్మంత్ , ఆదిత్య , గిరి తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ ప్రజ్ఞా పరీక్ష ప్రశ్నపత్రాలను విడుదల చేస్తున్న యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు

గూడూదూరు సమావేశంలో మాట్లాడుతున్న కెవి.నారాయణ

తాగునీటి సమస్య పరిష్కరించని పాలకులు

ప్రజాశక్తి-గూడూరు: ఐదేళ్ల కాలంలో వైసిపి ప్రభుత్వంలో గూడూరు పట్టణానికి గుక్కెడు తాగునీరు ఇవ్వలేక పోయారని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కెవి.నారాయణ విమర్శించారు. సిఐటియు కార్యాలయంలో సిపిఎం మండల కార్యదర్శి జె.మోహన్ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కెవి.నారాయణ మాట్లాడుతూ గూడూరును నగర పంచాయతీగా చేశారు తప్ప అభివృద్ధిని మాత్రం పాలకులు మర్చిపోయారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గూడూరు పట్టణానికి శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.54 కోట్లతో నాలుగు ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మించి సుంకేసుల నుండి పైప్‌లైన్ ద్వారా ఓవర్ హెడ్ ట్యాంకులను నింపి శాశ్వత తాగునీటి సమస్య పరిష్కరిస్తామని అధికార పార్టీ నాయకులు గొప్పలు చెప్పుకున్నారే తప్ప పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వం నుండి బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్లు తట్టా బుట్టా సర్దుకుని పారిపోయారన్నారు. గూడూరుకు పది కిలోమీటర్ల దూరంలో తుంగభద్రనది ఉన్నదని అక్కడినుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పంపించేసి గూడూరులో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును నిర్మించి శాశ్వత తాగునీటి సమస్య పరిష్కరించవచ్చన్నారు. తాగునీటి సమస్య పరిష్కరించని అధికార, ప్రతిపక్షపార్టీలను ప్రజలు ప్రశ్నించాఃలన్నారు. తాగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎంగా డిమాండ్ చేస్తున్నామన్నారు. గూడూరు సిపిఎం నాయకులు కె. రాజశేఖర్, వెంకటేశ్వర్లు,రంగన్న,మధు,దానమన్న,కె.రాజు, రామాంజనే యులు, కొమ్మురాజు పాల్గొన్నారు.

కల్లూరు తహశీల్దార్‌కు స్వాగతం పలికిన ఎపిడబ్ల్యుజెఎఫ్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కల్లూరు నూతన తహశీల్దార్‌గా సి.మునివేలు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు ఎపిడబ్ల్యూజెఎఫ్ కల్లూరు కమిటీ బొకేతో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో ప్రత్యేక దృష్టి సారించి సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ సి.మునివేలు తెలిపారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ పాణ్యం నియోజకవర్గం కార్యదర్శి నీలం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వి.విజయ్ కుమార్, కల్లూరు ఉపాధ్యక్షులు నాగేంద్ర, కోశాధికారి శ్రీనివాసులు, నాయకులు మల్లికార్జున, లక్ష్మి నారాయణ, వెంకటేశ్వరరెడ్డి, జేమ్స్, దేవరాజ్, శేఖర్ పాల్గొన్నారు.

ఎమ్మార్వోకు బొకేను అందజేస్తున్న ఎపిడబ్ల్యుజెఎఫ్ నాయకులు

గడువులోపు అర్జీలను పరిష్కరించాలి

- సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

ప్రజాశక్తి - ఆదోని

'స్పందన'లో లబ్ధిదారుల నుంచి స్వీకరించిన అర్జీలను గడువులోపు పరిష్కరించాలని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ అధికారులకు సూచించారు. సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన పరిష్కార వేదిక 'స్పందన'లో డివిజన్ పరిధిలోని ఆయా ప్రాంతాల లబ్ధిదారుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వ్యవస్థ పట్ల నమ్మకం కలిగేలా స్పందన అర్జీలను పరిష్కరించాలన్నారు. సీనియర్ సహాయకులు రామయ్య, డిఎల్‌డిఒ నాగేశ్వరరావు, డిఎల్‌పిఒ శ్రీనివాసులు, డిప్యూటీ డిఎంహెచ్ఒ సత్యవతి, మత్స్యశాఖ సహాయక ఇన్‌స్పెక్టర్ నాగరాజు, గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ ఇంజినీర్ రవికుమార్, ఆర్‌టిఒ నాగేంద్ర, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ చేతన్ ప్రియ, పౌర సరఫరాల శాఖ ఉప తహశీల్దార్ వలీ బాష పాల్గొన్నారు.

సమస్యలుంటే నేరుగా కలవొచ్చు

- గోనెగండ్ల నూతన సిఐ రామకృష్ణయ్య

ప్రజాశక్తి - గోనెగండ్ల

పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా సంప్రదించవచ్చని సిఐ ఎ.రామకృష్ణయ్య తెలిపారు. గోనెగండ్ల పోలీస్ స్టేషన్ మొట్టమొదటి సిఐగా ఎ.రామకృష్ణయ్య సోమవారం విధుల్లో చేరారు. గోనెగండ్ల పోలీస్ స్టేషన్ స్థాయి అప్‌గ్రేడ్ అయింది. ఇక్కడ ఎస్ఐగా ఉన్న ఎం.తిమ్మారెడ్డి సి.బెళగల్ పోలీస్ స్టేషన్కు బదిలీపై వెళ్లారు. గోనెగండ్ల పోలీస్ స్టేషన్ మొట్టమొదటి సిఐగా ఎ.రామకృష్ణయ్య సోమవారం విధుల్లో చేరి బాధ్యతలు చేపట్టారు. ఈయనకు ఎస్ఐ ఎం.తిమ్మారెడ్డి, ఎఎస్ఐ ఎన్.తిమ్మారెడ్డి, పోలీస్ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా ప్రజలు తనను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు. మండల ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈయన కర్నూలు త్రీ టౌన్, ఫోర్త్ టౌన్, మద్దికెర పోలీస్ స్టేషన్లలో ఎస్ఐగా పనిచేసి అక్కడి నుంచి అనంతపురం జిల్లా బెలుగుప్ప స్టేషన్లో పనిచేస్తూ జిల్లోని ఉద్యోగోన్నతి పొంది ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గోనెగండ్ల నూతన సిఐగా వచ్చారు.

ప్రజలకు అందని రేషన్

- తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ధర్నా

ప్రజాశక్తి-ఆలూరు

ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

మండలంలోని అగ్రహారం గ్రామంలో ప్రజలకు రేషన్ బియ్యం అందడం లేదని సిపిఎం మండల కార్యదర్శి షాకీర్, సీనియర్ నాయకులు కెపి.నారాయణస్వామి, ఎపి రైతుసంఘం మండల కార్యదర్శి ఈరన్న తెలిపారు. సోమవారం గ్రామంలోని కార్డుదారులకు రేషన్ బియ్యం పంపిణీ చేయలేదని సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి, డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అగ్రహారం గ్రామంలో గత నెలలో 50 మంది కార్డుదారులకు రేషన్ బియ్యం అందలేదన్నారు. ఈనెల 5వ తేదీ వచ్చినా రేషన్ సరఫరా చేయలేదని మండిపడ్డారు. ప్రభుత్వం చెబుతున్న మాటలకు.. కిందిస్థాయిలో పేదలకు అందుతున్న మాయమై పోతున్నాయని తెలిపారు. అధికారులు విచారించి రేషన్ డీలర్, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే రేషన్ పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకొని బియ్యంతో పాటు ఇతర సరకులు ఇవ్వాలని కోరారు. లేకపోతే గ్రామస్తులతో కలిసి జాతీయ రహదారిని దిగ్బంధిస్తామని హెచ్చరించారు. డివైఎఫ్ఐ నాయకులు మైనా, గోవర్ధన్, గిరి మూర్తి, అగ్రహారం గ్రామస్తులు పాల్గొన్నారు.

రోడ్డు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- డిఇకె మాజీ కౌన్సిలర్ తిమ్మప్ప వినతి

ప్రజాశక్తి - ఆదోని

డిఇకె వినతి పత్రం ఇస్తున్న తిమ్మప్ప

పట్టణంలోని 2వ వార్డు బాబాజీ పేటలో ఆంజనేయస్వామి ఆలయం పరిసరాల్లో సిమెంట్ రోడ్డును ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వార్డు మాజీ కౌన్సిలర్ తిమ్మప్ప కోరారు. సోమవారం మున్సిపల్ డిప్యూటీ ఇంజినీర్ నాగభూషణ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వాలంటీర్ ఉద్యోగంలో ఉన్న వ్యక్తి తాగునీటి పైపు వారి ఇంటి వద్దకు ఏర్పాటు చేసుకునేందుకు రోడ్డును తవ్వడం సమంజసం కాదన్నారు. పలువురికి ఉపయోగపడే రోడ్డును తవ్వి అలానే ఉంచడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేయించాలన్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని డిఇ నాగభూషణం రెడ్డి హామీ ఇచ్చారు.

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఒపిఎస్‌ను అమలు చేసే వారికే ఓటు

- యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి దేవపాల్

ప్రజాశక్తి - నందవరం

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పాత పింఛను విధానాన్ని అమలు చేసే వారికే ఉద్యోగ, ఉపాధ్యాయుల ఓటు అని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి దేవపాల్ తెలిపారు. సోమవారం మండలంలోని కనకవీడు పేట, కనకవీడు, నందవరం, హాలహర్వి, ఇబ్రహీంపురం, సోమలగూడూరు, ముగతి మిట్టసోమాపురం, రాయచోటి తదితర గ్రామాల్లో 'ఓట్ ఫర్ ఒపిఎస్' గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనేక పోరాటాల ఫలితంగా ఉద్యోగులకు పింఛను అమల్లోకి వచ్చిందని, పింఛను అనేది భిక్ష కాదు.. ఉద్యోగుల హక్కు అని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పాత పింఛను విధానంపై రాజకీయ పార్టీలు వైఖరిని స్పష్టం చేయాలని చెప్పారు. పాత పింఛను విధానాన్ని తీసుకొచ్చి అమలు చేస్తామని మేనిఫెస్టోలో చేర్చాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నీలి నాగరాజు, వెంకట రాముడు, సీనియర్ నాయకులు జ్ఞాన ప్రకాష్, విరుపాక్షి, రాజశేఖర్, దుబ్బన్న, నాగరాజు, హుస్సేన్, పరమేష్, రామాంజనేయులు, శివశంకర్, వెంకటేష్, గురు ప్రసాద్, నాగేంద్ర కుమార్, విజయ్, రామ్ కుమార్, ఇసాక్ పాల్గొన్నారు.

పూలమాల వేసి సన్మానిస్తున్న సిబ్బంది

బదిలీ అధికారికి ఆత్మీయ వీడ్కోలు

ప్రజాశక్తి - ఆదోని

ఉద్యోగోన్నతి పొంది అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ సూపరింటెండెంట్‌గా బదిలీపై వెళ్తున్న పరిపాలన అధికారి గోవింద్ సింగ్‌కు ఆదోని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ ఆత్మీయ వీడ్కోలు పలికారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ ఉద్యోగులకు, బదిలీలు, ఉద్యోగోన్నతులు సహజమని, ఎక్కడికెళ్లినా విధుల పట్ల నిబద్ధత కలిగి ఉండాలని సూచించారు.

కరువు సహాయక చర్యలు చేపట్టాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య

ప్రజాశక్తి - కోసిగి

జిల్లాలో కరువు సహాయక చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య కోరారు. కరువు ప్రాంతాల్లో పంట వేసి నష్టపోయిన ప్రతి రైతుకూ పత్తి, వేరుశనగ, కంది, జొన్న, ఆముదం, కొర్ర, సజ్జ, పంటలకు ఎకరాకు రూ.40 వేల పంట నష్ట పరిహారం ఇవ్వాలని, ఉల్లి, మిర్చి, ఉద్యానవన పంటలకు ఎకరాకు రూ.లక్ష రైతుల ఖాతాలకు జమ చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయం నుంచి ర్యాలీగా బయల్దేరి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. సిపిఐ మండల కార్యదర్శి గోపాల్ అధ్యక్షత వహించారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.తిమ్మయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.భాస్కర్, సిపిఐ మంత్రాలయం మండల కార్యదర్శి లక్ష్మినాయక్, కోసిగి మండల సహాయ కార్యదర్శి ఓంకార స్వామి, ఎఐవైఎఫ్ తాలూకా కార్యదర్శి ఎం.రాజు, ఎఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షులు ఎస్.ఈరేష్, మండల కార్యదర్శి ఆంజి, వీరేష్, నబీ, రైతు సంఘం మండల అధ్యక్షులు మూకప్ప, డిహెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు తిక్కయ్య పాల్గొన్నారు. ఆదోని (రూరల్) తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. సిపిఐ మండల నాయకులు ఈరన్న అధ్యక్షత వహించారు. సిపిఐ మండల, పట్టణ కార్యదర్శులు కల్లుబావి రాజు, సుదర్శన్, ఎఐటియుసి పట్టణ కార్యదర్శి వెంకన్న, కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సత్యనారాయణ, సిపిఐ నాయకులు మల్లేష్, చిన్న, హనుమంతు, దేవేంద్ర, నాగభూషణం, నరసప్ప పాల్గొన్నారు. దేవనకొండ పట్టణంలోని సిపిఐ కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఎపి రైతుసంఘం మండల కార్యదర్శి ఎమ్.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు కె.మద్దిలేటిశెట్టి, మండల కార్యదర్శి నరసరావు, రైతు సంఘం మండల గౌరవాధ్యక్షుడు వై.కందప్ప, సిపిఐ మండల సహాయ కార్యదర్శి నరసింహులు, ప్రజా సహాయ కార్యదర్శి వి.రాజశేఖర్, వ్యకాస మండల అధ్యక్షులు సి.కృష్ణ పాల్గొన్నారు.

కోసిగి తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపడుతున్న నాయకులు

హామీలు అమలు చేయకుండా ఓట్లెలా వేయాలి

- వికలాంగుల సంక్షేమ సంఘం జెఎసి జిల్లా అధ్యక్షులు నాగరాజు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

వికలాంగులకు హామీలు అమలు చేయకుండా ఓట్లెలా వేయమంటారని వికలాంగుల సంక్షేమ సంఘం జెఎసి జిల్లా అధ్యక్షులు బీసీ.నాగరాజు ప్రశ్నించారు. సోమవారం పట్టణంలోని మండల కార్యాలయం ఆవరణలో ఆయన మాట్లాడారు. వికలాంగులకు పింఛన్లు పెంచామని, ప్రతి నెలా 1న నేరుగా ఇంటికే వచ్చి ఇవ్వాలన్నా, సంక్షేమ పథకాలు అందిస్తున్నా మరోసారి తనను గెలిపించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోరుతున్నారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డికి వికలాంగులు ఎందుకు ఓటెయ్యాలని ప్రశ్నించారు. 2019 ఎన్నికల సమయంలో వికలాంగులకు ఎన్నో హామీలు ఇచ్చారని, వికలాంగుల ఓటు బ్యాంకు తో గద్దెనెక్కిన తర్వాత కేవలం పింఛను తప్ప ఇప్పటి వరకూ ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని, హామీ కూడా నెరవేర్చలేదని తెలిపారు. జెఎసి జిల్లా కార్యవర్గ సభ్యులు యుకె.ఎర్రిస్వామి, నరసింహులు, రామకృష్ణ, విశ్వనాథ్, వెంకటేశ్వర్లు, రామదాస్ పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు : సర్పంచి

ప్రజాశక్తి - మంత్రాలయం

వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు సర్పంచి తెల్లబండ్ల భీమయ్య ముందస్తు చర్యలు చేపట్టారు. రానున్న వేసవిలో గ్రామస్తులకు తాగునీరు సరఫరా చేసేందుకు ఐజీవల పాత ఊరులో పంచముఖి దర్శన్ వద్ద బోరు వేశారు. పాత ఊరు కాలనీ వాసులకు తాగునీరు అందించేందుకు ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి చేతుల మీదుగా పూజలు నిర్వహించి నీటి సరఫరాకు శ్రీకారం చుట్టారు. సోమవారం వైసిపి మండల ఇన్‌ఛార్జ్ విశ్వనాథ్ రెడ్డి, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఎమ్మెల్యే నిధులతో కొత్త బోరును 400 అడుగుల లోతు వేయించగా 3 ఇంచుల పడింది. ఈ బోరు ద్వారా రామచంద్ర నగర్ కాలనీ వాసులకు తాగునీరు సరఫరా చేస్తున్నట్లు సర్పంచి భీమయ్య తెలిపారు. సంతమార్కెట్ వద్ద కూడా నూతన బోర్లు ఏర్పాటు చేసి ఆ కాలనీ వాసులకు నీటి సరఫరా చేస్తున్నట్లు, నిధుల విడుదలకు సహకరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

IN THE COURT OF SENIOR CIVIL JUDGE, DHONE
E.P.NO 24/2023 IN OS.NO 73/2013

Kotra Rajani Kumar, S/O Kotra Gurrappa, aged about 38 years, Hindu, Business, R/O H.NO 16-96, Pathapeta, Dhone town and Mandal, Kurnool District. ...DECREE HOLDER

V/S

1. Ediga Vara Prasad S/O Ediga Pedda Maddaiah, aged about 51 Years, Hindu, Employee
2.E.Uma @ Uma Maheswari W/O Ediga Vara Prasad, aged about 41 years, House wife, both are Hindus, permanently residing at H.NO 24-65-3, Kondapeta, Dhone town and Mandal, now residing at C/O Ullakki Goud, opposite to vegitable market, Kodumuru village and Manda, Kurnool district.
3.T.Maheswara Reddy, aged about 45 years S/O Sunki Reddy, Hindu, Business, R/O H.NO 24-159-2, Kondapeta, Dhone town and Mandal, Kurnool district. ...JUDGEEMNT DEBTORS

Notice to Judgement Debtors No. 1 & 2
U/O 21 Rule 66 of C.P.C

పై తెలిపిన Decree Holder తన Martgage Decree Amount రాబట్టుకొనుటకు Judgement Debtors యొక్క Property ని వేలము వేయుటకై పై Execution Petition వేసి యున్నారు. పై Execution Petition 29-02-2024 తారీఖున పై కోర్టు నందు వేలము షరతులు నిర్ణయించడానికి వాయిదా కలదు. కావున Judgement Debtors No. 1 & 2 ఆయిన మీరు ఉదయం 10-30 గంటలకు స్వతహాగా కాని అడ్వకేట్ ద్వారా కాని హాజరు కావలయును లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడ జరుగునని తెలియజేయడమైనది.

By Court Order

వాయిదా తేది : 29-02-2024

G. Madhusudhana Rao, Advocate for Decree Holder, Dhone, Nandyal (Dist). Cell : 9441733503

జగన్‌తోనే సంక్షేమ పథకాలు...

- కార్యకర్తలకు అండగా ఉంటాం
- వైసిపి జిల్లా అధ్యక్షులు బివై.రామయ్య

ప్రజాశక్తి - దేవనకొండ

పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్.జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని వైసిపి జిల్లా అధ్యక్షులు బివై.రామయ్య, వైసిపి ఆలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బి.విరుపాక్షి, జెసిఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ తెర్నేకల్ సురేంద్ర రెడ్డి తెలిపారు. సోమవారం దేవనకొండ సొసైటీ ఫంక్షన్ హాలులో సమావేశం నిర్వహించారు. ముందుగా బస్టాండ్ సమీపంలోని వైఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సొసైటీ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఇంటి ముంగిట గడపలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సొసైటీ ఫంక్షన్ హాలులో 'సిద్ధం' గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యకర్తలు సైనికుల్లాగా పని చేసి వైసిపి విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాట నెరవేర్చిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. గతంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలను చంద్రబాబు నాయుడు నెరవేర్చలేక పోయారని గుర్తు చేశారు. జనసేన, టిడిపి, బిజెపిలు కలసి జగన్మోహన్ రెడ్డిపై రాజకీయంగా దాడులు చేసినప్పటికీ వాటికి బెదిరే ప్రసక్తే లేదన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 14 ఎమ్మెల్యే, 2 ఎంపి సీట్లను గెలుచుకొని వైసిపి క్లీన్ స్వీప్ చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లోనూ (గుప్ప) రాజకీయాలు లేకుండా అందరినీ సమానంగా చూసుకుంటున్నారు. వైసిపి మండల కన్వీనర్ మల్లికార్జున, ఎంపిపి భర్త లుముంబా, జెసిఎస్ మండల కో-ఆర్డినేటర్ రాజారెడ్డి, వైసిపి మండల నాయకులు మధుసూదన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, నిజాలు రెడ్డి, మోహన్ రెడ్డి, ప్రేమ్ నాథ్ రెడ్డి, నారాయణరెడ్డి, మదన్‌మోహన్ రెడ్డి, తెర్నేకల్ సర్పంచి అరుణ్ కుమార్, నాయకులు కొత్తపేట బాబు, చాప ఈరన్న, రామచంద్ర, ఎంపిటిసిలు తపాల శ్రీనివాసులు, నామాల శ్రీనివాసులు పాల్గొన్నారు. **ఆస్పరి** మండలం రామతీర్థం శివాలయం దగ్గర సమావేశం నిర్వహించారు. వైసిపి జిల్లా అధ్యక్షులు బివై.రామయ్య, ఆలూరు ఇన్‌ఛార్జ్ విరుపాక్షి, జెసిఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ తెర్నేకల్ సురేంద్ర రెడ్డి మాట్లాడారు. అనంతరం సిద్ధం గోడపత్రికను ఆవిష్కరించారు. ముందుగా లింగేశ్వర స్వామి పంచముఖి గాయత్రి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఛైర్మన్ గోవర్ధన, కెడిసిసి బ్యాంకు డైరెక్టర్ రాఘవేంద్ర, జడ్‌పిటిసి దొరబాబు, ఆస్పరి, చిప్పగిరి వైసిపి మండల కన్వీనర్లు పెద్దయ్య, మారయ్య, మాజీ కన్వీనర్ రామాంజనేయులు, జెసిఎస్ మండల కన్వీనర్ బసవరాజు, కోకన్వీనర్ పురుషోత్తం రెడ్డి, కొత్తకాపు మధుసూదన్ రెడ్డి, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహేంద్ర, సొసైటీ సిఇఒ అశోక్, సొసైటీ మాజీ ఛైర్మన్లు శేఖర్‌రెడ్డి, నరసింహులు, సర్వంచుల సంఘం మండల అధ్యక్షులు హరికృష్ణ పాల్గొన్నారు.

దేవనకొండలో 'సిద్ధం' గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న రామయ్య, విరుపాక్షి

ఆస్పరిలో మాట్లాడుతున్న బివై.రామయ్య

తహశీల్దార్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

సబ్ కలెక్టర్‌ను కలిసిన తహశీల్దార్ హసీనా సుల్తానా

ఆదోని తహశీల్దార్‌గా హసీనా సుల్తానా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె అనంతపురం జిల్లా హిందూపురం నుంచి బదిలీపై ఆదోనికి వచ్చారు. గతంలో ఇక్కడ పని చేసిన తహశీల్దార్ వెంకటలక్ష్మి కడప జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా తహశీల్దార్ హసీనా సుల్తానా మాట్లాడారు. సాధారణ ఎన్నికల బదిలీలో భాగంగా ఆదోనికి వచ్చినట్లు తెలిపారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. సబ్ కలెక్టర్ ఛాంబర్‌లో ఆదోని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మకు పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది నూతన తహశీల్దార్‌కు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. డిప్యూటీ తహశీల్దార్ రజనీకాంత్ రెడ్డి, ఆర్‌ఐ పెద్దయ్య పాల్గొన్నారు.

గోనెగండ్ల : గోనెగండ్ల తహశీల్దార్‌గా పార్వతి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న వేణుగోపాల్ ఎన్నికల బదిలీల్లో భాగంగా అనంతపురం జిల్లాకు వెళ్లారు. ఆయన స్థానంలో చిత్తూరు జిల్లా కుప్పంలో పని చేస్తున్న పార్వతి గోనెగండ్ల తహశీల్దార్‌గా సోమవారం విధుల్లో చేరారు. ఆమె మాట్లాడుతూ... ఎన్నికల విధులు సజావుగా నిర్వహించేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తహశీల్దార్‌గా తాను బాధ్యతలు స్వీకరించానని తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియ, ఎన్నికల్లో సమస్యలు తలెత్తకుండా సజావుగా నిర్వహించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈమెకు డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీ రాజా, ఆర్‌ఐ సుబ్బారెడ్డి, వీఆర్‌వోలు వెంకటేశ్వర్ రెడ్డి, అజయ్, ఎ.శ్రీనివాసులు, ఉమర్ ఫరూక్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు.

గోనెగండ్ల...

మంత్రాలయం : ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన శ్రీరాఘవేంద్రస్వామిని మంత్రాలయం, ఎమ్మిగనూరు తహశీల్దార్లు జి.శ్రీధర్ మూర్తి, వి.శేషారెడ్డి దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో భాగంగా అనంతపురం జిల్లా ఉరవకొండ తహశీల్దార్‌గా పని చేస్తున్న జి.శ్రీధర్ మూర్తి మంత్రాలయం తహశీల్దార్‌గా బదిలీ అయ్యారు. మంత్రాలయం తహశీల్దార్‌గా పని చేస్తున్న చంద్రశేఖర్ చిత్తూరు జిల్లా నగరి తహశీల్దార్‌గా బదిలీ అయ్యారు. ఎమ్మిగనూరు తహశీల్దార్‌గా పని చేస్తున్న ఆంజనేయులు అనంతపురం జిల్లాకు బదిలీపై వెళ్లారు. బాధ్యతలు చేపట్టిన మంత్రాలయం, ఎమ్మిగనూరు తహశీల్దార్లు శ్రీమఠం మేనేజర్ ఎస్.కె.శ్రీనివాసరావును మర్యాద పూర్వకంగా కలిశారు.

శ్రీమఠం మేనేజర్‌ను కలిసిన తహశీల్దార్లు

ఆస్పరి : ఆస్పరి తహశీల్దార్‌గా ఈరమ్మ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న తహశీల్దార్ కుమారస్వామి అనంతపురం జిల్లాకు బదిలీపై వెళ్లారు. అనంతపురం జిల్లాలోని విడపనకల్లు మండలంలో పని చేస్తున్న ఈరమ్మ ఆస్పరికి వచ్చారు.

తహశీల్దార్ అలెగ్జాండర్

ఎంపిడిఒ రఘునాథ్ గుప్త

తహశీల్దార్, ఎంపిడిఒ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - కౌతాళం

కౌతాళం తహశీల్దార్‌గా అలెగ్జాండర్, ఎంపిడిఒగా రఘునాథ్ గుప్త సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతపురం, సత్య సాయి జిల్లాల నుంచి కౌతాళం మండలానికి వీరిని ప్రభుత్వం తహశీల్దార్, ఎంపిడిఒలు నియమించింది. అనంతపురం జిల్లా నుంచి తహశీల్దార్ అలెగ్జాండర్, సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం నుంచి ఎంపిడిఒ రఘునాథ్ గుప్తను కౌతాళం మండలానికి నియమించారు. తహశీల్దార్ అలెగ్జాండర్ మాట్లాడుతూ... త్వరలో ఎన్నికలు జరుగుతున్నందున ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలూ సహకరించాలని కోరారు.

మహారాష్ట్ర రెండవ అదనపు జిల్లా కోర్టు కర్నూలు అట్ ఆదోని
G.W.O.P.NO. 25/2023.

Between:
వడ్ల లలిత W/o వడ్ల వీరేష్, వయస్సు 39 సం., ఇంటి నెంబర్ : 5/251, ఎమ్మిగనూర్. ...పిటీషనర్

V/s

To Whom So ever it may concern (NIL) ...రెస్పాండెంట్

జనరల్ నోటీసు టూ పబ్లిక్

తెలియజేయునది ఏమనగా పై తెలిపిన పిటీషనర్ పైన వడ్ల వీరేష్, వయస్సు 39 సం.లు ఇంటి నెంబర్ : 5/251, ఎమ్మిగనూర్, నా పిల్లలు నా సంరక్షణలో ఉన్నారు. నా యొక్క పిల్లలు పేర్లు 1) వడ్ల అర్జున, 2) వడ్ల నివారికా, 3) వడ్ల హర్షిత వీళ్ళ ముగ్గురు మైనర్ కాబట్టి వీళ్ళ విద్య భవిష్యత్ మరియు నిర్వహణ కోసం షెడ్యూల్ పేర్కొన్న ఆస్తిని కేటాయించడానికి అమ్మకానికి గౌరవనీయులైన కోర్టు కు అనుమతి కోరుతూ ఈ పిటిషన్ దాఖలు చేశాను. ఈ ముగ్గురు మైనర్ పిల్లలు అయినందువలన వారి న్యాచరల్ గార్డియన్ తల్లి వడ్ల లలిత గారు సదరు ఆస్తిని విక్రయించడం కోరకు అనుమతి కోరుతూ ఈ గార్డియన్ పిటిషన్ అదనపు జిల్లా కోర్టు కర్నూలు అట్ ఆదోని నందు గార్డియన్ పిటీషన్ దాఖలు చేసియున్నారు. కావున ఇందు విషయమును, ఎవ్వరికైనా ఏటువంటి ఆక్షేపణలు గాని అభ్యంతరములుగాని ఉన్న యెడల - విక్రయించడంపై అభ్యంతరాలు ఉన్న వ్యక్తులు 29.02.2024 ఉదయం 10:30 గంటలకు గౌరవ రెండవ అదనపు జిల్లా కోర్టు కర్నూలు అట్ ఆదోని న్యాయస్థానం ముందు వ్యక్తిగతంగా లేదా న్యాయవాది ద్వారా తమ అభ్యంతరాలు ఏవైనా ఉంటే తెలియజేయడానికి తప్పకుండా హాజరుకావలెను అని పిలువుచున్నారు. ఎవ్వరూ హాజరు కాని యెడల పై కోర్ట్ వారు కేసును పిటిషన్ పరముగా తీర్మానం చేయడం జరుగుతుంది.

షెడ్యూలు:

ITEM NO.1: Open site situated in the Registration District of Kurnool and Sub Registration District of Yemmiganur and in Yemmiganur town with the following particulars: Sy.No.321/1B, Pyki, Extent: 300 Sq. yards

Boundaries: -
East: Eranna House,
West: Vadla Veeresh House
North: Bazarappa house
South: Rastha

Measurement :-
East to West: 12 feet & North to South: 72 feet total 864 sq. feet Or 96 sq. yards

This property situated within the Municipal limits near the house bearing D.No. 2/253, residential area Mekala Baza in Kummari Veelhi, Yemmiganur.

ITEM NO.2: Open site situated in Isvi village in Adoni Mandalam and within the Registration District of Kurnool and Sub. Registration District of Adoni and with the following particulars:

Sy.No.148/A Pyki Ac. 6.17 cents
Sy.No. 149 pyki Ac. 1.41 cents
Sy.No. 150 pyki Ac. 6.22 cents
Sy.No. 153/C2 Pyki Ac. 0.54 cents
Sy.No. 153/D1 pyki Ac. 0.85 cents
Ac. 15.19 cents Pyki 300 sq. yards

Boundaries of Plot No. 148/A
East: Plot No. 148 open site-
West: Plot No. 148/B open site
North: 30 feet wide road
South: 40 feet wide road

Measurements of Plot No. 148/A
East to west: 30 feet & North to South L.45 feet total 1350sq.feet Or 150 sq. yards

Boundaries of Plot No.148/B
East: Plot No.148/A
West land of others
North: 30 feet wide road
South: 40 feet wide road

Measurements of Plot No. 148/B
Eastern side 45 feet, Western side 22.50 feet Northern side 40 feet Southern side 40 feet Total 1350 sq. feet or 150 sq. Yards

ITEM NO3: Land situated in the Registration District of Kurnool and Sub.Registration District of Yemmiganur and in the village of Kadimetla in Yemmiganur Mandalam with the following particulars:
Sy.No. 417-1 pyki Extent: 1.40 cents

Boundaries:-
East: Kampala Mallikarjuna Achari land
West: Bandageri Chinna Bazari @ Rogenna land
North: Kampala Mallikarjuna Achari & Kampala Raghava Achari lands
South: Bandageri Chinna Bazari @ Rogenna land

K. Shaukat Tabrez Advocate, Adoni.

మృతుని కుటుంబానికి విరుపాక్షి పరామర్శ

ప్రజాశక్తి-ఆలూరు

రూ.5 వేల ఆర్థిక సాయం అందజేస్తున్న విరుపాక్షి

మండలంలోని హులేబీడు గ్రామంలో ప్రమాదంలో మృతి చెందిన బాలుడు మోర్జిన్ కుటుంబాన్ని వైసిపి ఇన్‌ఛార్జ్ బి.విరుపాక్షి సోమవారం పరామర్శించారు. బాలుని కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. అంతకుముందు బాలుని మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించి బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. టిడిపి మాజీ ఇన్‌ఛార్జ్ వీరభద్రగౌడ్ తనయుడు గిరి మల్లేష్ గౌడ్ బాలుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాలుని కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

ఈరన్న స్వామికి వెండి విరాళం

ప్రజాశక్తి - కౌతాళం

శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానానికి భక్తుడు వెండి విరాళంగా ఇచ్చినట్టు దేవాలయ సూపరింటెండెంట్ మల్లికార్జున తెలిపారు. సోమవారం ఆదోని పట్టణానికి చెందిన ఎం.కృష్ణ 3 కిలోల 240 గ్రాముల వెండి గట్టు దేవస్థానానికి విరాళంగా అందజేశారన్నారు. వీరికి దేవస్థానం తరఫున స్వామివారి దర్శనం కల్పించారు. సీనియర్ అసిస్టెంట్లు కిరణ్, కుమార్ పాల్గొన్నారు.

వెండి విరాళంగా ఇస్తున్న భక్తుడు

రాయల్ ఫ్యామిలీ అంటూనే..!

- వార్షిక ఆదాయం రూ.లక్ష చూపించి కార్డు ఎలా తీసుకున్నారు..?
- ఎమ్మెల్యే సాయి ప్రసాద్‌రెడ్డిపై టిడిపి నాయకులు ఉమ్మి సలీం ఘాటు వ్యాఖ్యలు

ప్రజాశక్తి - ఆదోని

రాయల్ ఫ్యామిలీ అంటూనే.. 'ఏదానికి రూ.1 ఆదాయం' అంటూ ఎలా పింక్ కార్డు పొందారో చెప్పాలని టిడిపి నాయకులు ఉమ్మి సలీం ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డికి సవాలు విసిరారు. సోమవారం ఆదోనిలోని ఆయన గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉమ్మి సలీం మాట్లాడారు. ఆదోని ఎమ్మెల్యే అవినీతిపై ఎప్పుడు ఆరోపణలు చేసినా, ఆధారాలతో చూపించినా 'తాము కాలం నుండి పుట్టుకతోనే భూస్వాములం, రాజులం. రారాజులం. రాయల్ ఫ్యామిలీ' అంటూ ఎమ్మెల్యే అవుతున్నారని తెలిపారు. మొదటిసారిగా ఎమ్మెల్యే అయిన తర్వాత వార్షిక ఆదాయం రూ.లక్ష అంటూ కార్డు ఎలా తీసుకున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో మొదటిసారిగా 2004లో ఎమ్మెల్యేగా సాయి ప్రసాద్ రెడ్డి గెలుపొందారని తెలిపారు. 2005, నవంబర్ 19న పిఎపి 138303900316 కు గల హౌస్ హోల్డ్ కార్డులో వార్షికాదాయం రూ.లక్ష అంటూ ప్రభుత్వానికి అఫిడవిట్ ఇచ్చారని చెప్పారు. నిజంగా ఎమ్మెల్యేకు ఏదానికి రూ.లక్ష సంపాదన ఉంటే.. ప్రజలకు సేవ చేస్తున్నామని చెప్పుకునే ఎమ్మెల్యే ఈ 20 ఏళ్లలో ఇన్ని రూ.కోట్లు ఎలా సంపాదించారని ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన అఫిడవిట్‌లో కూడా తప్పుడు సమాచారం ఇచ్చి తప్పించుకోవాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. 20 ఏళ్లుగా ఆదోనిలో ఏ వ్యాపారమూ చేయని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి కుటుంబం కర్నూలులో ఇళ్లు ఎలా కొన్నారని, నంద్యాల నూనెపల్లెలో స్థలాలు ఎలా తీసుకున్నారని, ఆదోనిలో రెండు ఇళ్లు, ఒక పెద్ద అపార్ట్‌మెంట్ లాంటి సెటిల్‌మెంట్ ఆఫీసు, కార్లు ఉండటానికి 20 సెంట్ల స్థలం, ఆదోనిలో పొలాలు, స్థలాలు, హైదరాబాదులో పెద్ద పెద్ద వెంచర్లు ఎలా సంపాదించారని ప్రశ్నించారు. నాయకులు మహ్మద్ హుస్సేని, షేక్ జబ్బార్, సలీం, సిద్ధిక్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఉమ్మి సలీం

IN THE COURT OF THE PRINCIPAL JUDGE : DHONE
O.S.No. 455/2023

Andhra Pragathi Grameena Bank Rep by its Manager, Veldurthi. ...Plaintiff

Vs

కత్తెక్క గారి యల్లా రెడ్డి, తండ్రి సుంకి రెడ్డి, ఇంటి నెం.2-119, వెల్దుర్తి గ్రామం & మండలం, కర్నూలు జిల్లా. ...Defendant No:1

1వ ప్రతివాదికి నోటీస్

పై దావాను బ్యాంకు వారు క్రాప్‌లోన్ బాకీ గాను దాఖలు చేసియున్నారు. సీపు కోర్టువారు పంపిన సమన్స్ తీసుకోనక తప్పించుకు తిరుగుచున్నావు. కావున పై కోర్టు నందు 14-03-2024వ తేదిన ఉదయం 10.30 గంటలకు సీవుగాని, సీ తరపు వకీలు ద్వారా హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేనిచో నీ పరోక్షమందు తీర్మానించబడును. అని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది : 14-03-2024

M.GOPAL REDDY, B.COM., B.L., Advocate, DHONE, NANDYAL DIST, CELL : 9440557898



కొలిమిగుండ్ల నుండి కూకట్‌పల్లికి బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

హామీలు అమలు చేయాలి

- 'మధ్యాహ్న భోజన' కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
- సిఐటియు ఆధ్వర్యంలో ఎంఇఒ కార్యాలయాల ఎదుట నిరసన

నందికొట్కూరు ఎంఇఒ కార్యాలయంలో అధికారికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు, కార్మికులు

ప్రజాశక్తి - విలేకరులు

మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో ఎంఇఒ కార్యాలయాల ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాడు పాదయాత్రలో మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం సిఐటియు ఆధ్వర్యంలో ఎంఇఒలకు వినతిపత్రాలు అందజేశారు.

పగిడ్యాల : మధ్యాహ్న భోజన పథక కార్మికులకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఎంఆర్‌సి భవనంలో ఎంఇఒ సుభాన్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి నాడు పాదయాత్రలో మధ్యాహ్న భోజన పథక కార్మికులకు రూ.10 వేలు వేతనం ఇచ్చి, సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వా దాదాపు ఐదు సంవత్సరాలు కావస్తున్నా పరిష్కరించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పాదయాత్రలో మడమ తిప్పను మాట తప్పనని చెప్పి మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన మాట తప్పారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో దేవమ్మ, విమలమ్మ, నాగరత్నమ్మ, నాగమ్మ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండే కార్మికులకు కనీస వేతనం అమలు చేసి, పని భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య, మండల కార్యదర్శి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బేతంచెర్ల మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ముందు మధ్యాహ్నం భోజనం కార్మికుల మండల నాయకురాలు రుక్మిణి దేవి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. మధ్యాహ్న భోజనం వండుతున్న కార్మికులు 20 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఎలాంటి ఉద్యోగ భద్రత కల్పించకపోగా ప్రభుత్వం బడ్జెను తగ్గించడం దారుణం అన్నారు. ప్రభుత్వము సకాలంలో బిల్లులు చెల్లించకపోయినా వడ్డీలకు తెచ్చి విద్యార్థులకు భోజన సదుపాయం కల్పిస్తున్న వంటలకు ఆయా పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు, పెన్షన్స్ సౌకర్యం కల్పించకపోవడం, తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం మంచి ఆహారము వండి పెట్టాలంటే ఒక విద్యార్థికి 20 రూపాయలు మెనూ చార్జీలు పెంచాలని వారన్నారు. ప్రస్తుతము ప్రాథమిక విద్య అందిస్తున్న స్కూళ్లలో ఒక్క రూపాయి పావుల నుండి ఐదు రూపాయల వరకు చెల్లిస్తూ మాతో వెట్టి చాకిరి చేయించుకుంటుందని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. మధ్యాహ్నం భోజనం వండే కార్మికుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే **మిగతా 6వ పేజీలో...**

కొలిమిగుండ్ల టు కూకట్‌పల్లికి బస్సు సర్వీసు

- ప్రారంభించిన జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

కొలిమిగుండ్ల ఆర్టీసీ బస్టాండ్ నుండి హైదరాబాద్ కూకట్‌పల్లికి ఏర్పాటు చేసిన బస్సు సర్వీసును జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్‌పల్లి బస్సును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మూడు జిల్లాల సరిహద్దు మండలం కావడంతో పది సంవత్సరాల క్రితం కొలిమిగుండ్ల నుండి హైదరాబాద్ వెళ్లే బస్సు సర్వీస్ తీసివేయడంతో ప్రజలు తాడపత్రి, బనగానపల్లె, జమ్మలమడుగు వెళ్లి ప్రయాణించాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ఈ విషయాన్ని ఆర్టిసి ఉన్నత అధికారి శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లడంతో బస్సు సర్వీసును ప్రారంభించినట్లు చెప్పారు. కొలిమిగుండ్లలో కూకట్‌పల్లి సర్వీసు బస్సు ప్రతిరోజూ రాత్రి 8:15 గంటలకు బయలుదేరి ఉదయం 5 గంటలకు కూకట్‌పల్లికి చేరుకుంటుం దన్నారు. అనంతరం కొలిమిగుండ్ల ఆర్టీసీ బస్టాండ్‌లో చేసిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఆర్ఎం రజియా సుల్తానా, డిఎం రవి కిషోర్, వైసిపి నాయకులు పేరం సత్య నారాయణరెడ్డి, లాయర్ మహేశ్వర్ రెడ్డి, పేరం నందకిషోర్ రెడ్డి, సర్పంచ్ శివ రాముడు, పేరం సూర్యనారాయణ రెడ్డి, కలవటాల తిమ్మారెడ్డి, కోటపాడు రామ సుబ్బయ్య, బి వెంకటసుబ్బయ్య, ఆర్టీసీ సిబ్బంది వెంకటన్న, మల్లికార్జున, సుబ్రహ్మణ్యం, సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

నూతన డిఐజిని కలిసిన ఎస్‌పి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

కర్నూలు రేంజ్ డిఐజిగా సిహెచ్.విజయరావ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు సోమవారం కర్నూలు బి.క్యాంపులోని డిఐజి కార్యాలయంలో నూతన డిఐజి సిహెచ్. విజయరావ్‌ని నంద్యాల జిల్లా ఎస్పీ కె .రఘువీర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

నూతన డిఐజిని కలిసి పుష్ప గుచ్ఛం అంద జేస్తున్న జిల్లా ఎస్‌పి

దళితుల స్మశాన వాటిక ఆక్రమణ

- ముళ్ల కంచెను తొలగించిన దళితులు
- తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా.. వినతి

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరం మండలం నరసాపురం గ్రామంలో దళితుల స్మశాన వాటిక భూమిని అగ్రవర్ణాలకు చెందిన ఓ నాయకుడు స్థలం తనదంటూ ఆక్రమించి భూమి చుట్టూ ముళ్లకంచె ఏర్పాటు చేసిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. విషయం తెలిసిన దళితులు వెంటనే స్మశాక వాటిక వద్దకు చేరుకుని ముళ్లకంచెను ఏర్పాటు చేయడంపై ఆగ్రహిస్తూ తొలగించారు. దీంతో అగ్రవర్ణ నాయకుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్సై గ్రామానికి చేరుకుని పరిశీలించారు. దళితులను ముళ్లకంచె ఎందుకు తొలగించారని ఎస్ఐ అడిగారు. తమ పూర్వీకుల నుంచి ఆ స్థలంలోనే దహన సంస్కారాలు నిర్వహించుకుంటున్నామని, ఇప్పుడు ఆ స్థలం ఆక్రమించుకున్నాడని దళితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై తమకు న్యాయం చేయాలని ఎస్సైని కోరగా పొలం సమస్య కాబట్టి తహశీల్దారును సంప్రదించాలని ఎస్ఐ సూచించారు. దీంతో దళితులు తహశీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని ఆందోళన నిర్వహించి వినతిపత్రం అందజేశారు. తహశీల్దార్ మురళీమోహన్ స్మశాన స్థలం గురించి విచారణ జరిపి దళితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. కార్యక్రమంలో దళితులు పాల్గొన్నారు.

తహశీల్దార్ మురళీమోహన్‌కు వినతి పత్రం అందజేస్తున్న దళితులు

సమయ పాలన పాటించాలి

- హాజరు కాని అధికారులకు షోకాజ్ నోటీసులు
- స్పందన విజ్ఞప్తుల పరిష్కారానికి చర్యలు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలోని కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమానికి సకాలంలో హాజరు కాని అధికారులపై జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సకాలంలో హాజరు కాని అధికారులకు షోకాస్ నోటీసులు ఇవ్వాలని డిఆర్‌ఒ పద్మజను ఆదేశించారు. అంతకుముందు వైఎస్ఆర్ సెంటినరీ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమంలో జిల్లా నలమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి కలెక్టర్ విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన విజ్ఞప్తులకు వేగవంత పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో అధికారుల హాజరు తీసుకుంటుండగా కొంతమంది అక్కడ లేకపోవడంతో జిల్లా కలెక్టర్ నివ్వెరపోయారు. ఉదయం 10:30 గంటలైనా కొంతమంది అధికారులు హాజరు కాకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పందన సమస్యలను క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి ఫిర్యాదు దారులు సంతృప్తి చెందే స్థాయిలో పరిష్కరించాలని సూచించారు. పరిష్కరించదగ్గ సమస్యలను ఏ మాత్రం జాప్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలన్నారు. పరిష్కారం కాని సమస్యలకు సవివరమైన కారణాలు తెలుపుతూ ఎండార్స్మెంట్ ఇచ్చి విశదీకరించాలని చెప్పారు. పత్రికలో వచ్చిన ప్రతికూల వార్తలు కూడా వెంటనే స్పందించి అదేరోజు సాయంత్రంలోగా రీజాయిండర్లు ఇవ్వాలని సూచించారు. స్పందన కార్యక్రమంలో మొత్తం 211 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏలోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

స్పందనలో కొన్ని వినతులు..

- 'బైక్ మీద వెళ్తుంటే ప్రమాదవశాత్తు కింద పడి కాలు విరిగి పూర్తిగా తీసేశారు. జీవనోపాధి కోసం పనికి వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉంది. నాకు మూడు చక్రాల సైకిల్ ఇప్పించి సహాయం చేయగలరు' అనినంద్యాల పట్టణంలోని దేవనగర్‌కు చెందిన సిహెచ్.అచ్చయ్య కలెక్టర్‌కు అర్జీ అందజేశారు.
- 'నాకు నందికొట్కూరు పొలిమేర సర్వే 196లో 3 ఎకరాల ప్రభుత్వ భూమిని 45 సంవత్సరాల నుండి సాగుచేసుకుంటున్నాను. పొలం నా పేరు మీద లేదు. ఆన్లైన్ చేయించి పట్టాదారు పాసుపుస్తకం ఇప్పించగలరు' అని నందికొట్కూరు ఎబిఎం పాలెం వాసి వడ్డెమాను మద్దిలేటి వినతిపత్రం అందజేశాడు.
- 'నేను వితంతువు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకొంటే పేరు వచ్చింది కానీ డబ్బులు పడడం లేదని సచివాలయం సిబ్బంది చెబుతున్నారు. నా సమస్యను పరిష్కరించి న్యాయం చేయండి' అంటూ కోవెలకుంట్ల మండలం భీమునిపాడు గ్రామ బాధితురాలు కె.మహేశ్వరమ్మ కలెక్టర్‌కు అర్జీ సమర్పించింది.

ప్రజల నుండి వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్

నివాళులర్పిస్తున్న మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

టిడిపి నాయకుడు మృతి

- నివాళులర్పించిన మాజీ సర్పంచి బిసి.రాజారెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె : మండలంలలోని తమడపల్లె గ్రామానికి చెందిన టిడిపి నాయకులు ఎద్దుల బాల తిమ్మయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజా రెడ్డి గ్రామానికి వెళ్లి బాల తిమ్మయ్య భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కొలిమిగుండ్ల సిఐ గోపినాథ్ రెడ్డి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల : కొలిమిగుండ్ల సిఐగా సి.గోపినాథ్ రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఎస్సై రమేష్ రెడ్డి నుండి సిఐగా గోపినాథ్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలిమిగుండ్ల పరిధిలోని శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తి లేదని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పాఠశాల సమీపంలో క్షుద్ర పూజల కలకలం

- భయాందోళనలో విద్యార్థులు, స్థానిక ప్రజలు

ప్రజాశక్తి - రుద్రవరం : మండలంలోని ముత్తలూరు గ్రామ సమీపంలోని ప్రాథమికోన్నత పాఠశాల సమీపంలో సోమవారం క్షుద్ర పూజలు స్థానిక ప్రజల్లో కలకలం రేపాయి. విద్యార్థులు, రైతులు, గ్రామస్తులు, కూలీలు భయాందోళన చెందుతున్నారు. గ్రామస్తులు వివరాల మేరకు... గత కొన్ని మాసాల నుంచి ఈ ప్రాంతంలో అప్పుడప్పుడు క్షుద్ర పూజలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికీ నాలుగుసార్లు క్షుద్ర పూజలు నిర్వహించినట్లు గ్రామస్తులు తెలిపారు. క్షుద్ర పూజలు నిర్వహించే చోట పసుపు, కుంకుమ, నిమ్మకాయలు, బొమ్మ, బొమ్మపై ఇనుప శీలలు గుచ్చి, ముగ్గులు వేశారని గ్రామస్తులు తెలిపారు. అధికారులు ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొని ఈ ప్రాంతంలో క్షుద్రపూజలు జరగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

క్షుద్ర పూజలు చేసిన చోట ఉంచిన నిమ్మకాయలు

అబద్ధాన్ని నమ్మించడంలో అఖిలప్రియ ముందుంటారు

- కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

అబద్ధాన్ని నిజమని నమ్మించడంలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ముందుంటారని కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డితో పాటు తమపై నిరాధార ఆరోపణలు చేశారని, వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. ముస్లిం సోదరులకు తాను అన్యాయం చేశానని, వారి పొలం విషయంలో ఎమ్మెల్యేకు చెప్పి న్యాయం చేయలేదని ఆమె ఆరోపించారని చెప్పారు. ముందుగా ఆ పొలాన్ని తాము కృష్ణవేణి అనే మహిళ వద్ద కొన్నామని, అసలు ఆ పొలాన్ని ఆ మహిళకు మాజీ మంత్రి ఎస్‌వి సుబ్బారెడ్డి రాసి ఇచ్చిన పత్రాలను చూపించారని చెప్పారు. కృష్ణవేణి వద్ద తాము కొని రిజిస్టర్ చేయించుకున్నాక సదరు ముస్లిం కూడా ఆ పొలంలో వాటా ఉందని తన దగ్గరకు వచ్చారన్నారు. తాను మానవతా దృక్పథంతో ఆ ముస్లిం కుటుంబానికి న్యాయం చేస్తానని చెప్పి వారికి హామీ ఇచ్చానని తెలిపారు. ఈ విషయం తెలియకుండా మాజీ మంత్రి అఖిలప్రియ ముస్లింల పొలాలను లాక్కున్నారని ఆరోపించడం తగదన్నారు. గొట్లూరు కుటుంబం ఎల్లప్పుడూ గంగుల కుటుంబం వెంటే ఉంటుందని, ఏనాడు పక్క చూపు చూడలేదని స్పష్టం చేశారు. మాజీ మంత్రి భూమా అఖిలప్రియ హుందాగా వ్యవహరించాలని, ఎమ్మెల్యేపై చేసిన ఆరోపణలకు స్పష్టమైన ఆధారాలు ఉంటే మీడియాకు చూపాలన్నారు. మాజీ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ నరసింహారెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి రాజకీయ లబ్ధి కోసం ఎవరిమీదనైనా ఎంతటి బురదనైనా చల్లుతారని విమర్శించారు. అనంతరం టి.లింగందిన్నె బద్రి వీరన్న, సుబ్బరాయుడు తదితరులు మాట్లాడారు.

మాట్లాడుతున్న కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి

వాటర్ ట్యాంక్ కూల్చివేతపై చర్యలు తీసుకోవాలి

- సిఐటియు, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ డిమాండ్

ప్రజాశక్తి - పాణ్యం

పాణ్యంలోని బస్టాండ్ వద్ద బిసి కాలనీలో వున్న చిన్న వాటర్ ట్యాంక్‌ను, దాని పక్కన ఉన్న స్థలం యజమాని స్థలం ఆక్రమించుకోవడానికి కూల్చివేశాడని, అధికారులు చర్యలు తీసుకోవాలని సిఐటియు, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం బిసి కాలనీ ప్రజలతో కలిసి నాయకులు ఇఒను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి కె.భాస్కర్ మాట్లాడుతూ రాబోయే వేసవి కాలంలో తాగునీటికి ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఆ వాటర్ ట్యాంక్ నుండి చాలామంది ప్రజలు నీటిని ఉపయోగిస్తున్నారని, వెంటనే ఈవో, సర్పంచి ఆ ట్యాంకును పునరుద్ధరించాలని, లేనిపక్షంలో అక్కడి ప్రజలను సమీకరించి పంచాయతీ కార్యాలయం దగ్గర పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అధికారులు ఇచ్చిన హామీతో మహిళలు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు శివ, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ప్రతాప్, మురళి, అక్బర్ బాషా, ఖాదర్‌బాషా, మహిళలు పాల్గొన్నారు.

ఇఒతో మాట్లాడుతున్న ప్రజా సంఘాల నాయకులు

ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన టౌన్ నూతన డిఎస్పి

నంద్యాల పట్టణ డిఎస్‌పిగా రవీంద్రనాథ్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

సాధారణ బదిలీలో భాగంగా సత్యసాయి జిల్లాలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తు ప్రమోషన్‌పై నంద్యాల టౌన్ డిఎస్‌పిగా వచ్చిన ఎన్.రవీంద్రనాథ్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డిని జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

నడిగడ్డలోని కుళాయిల్లో మురుగునీరు

- అనారోగ్యంతో హాస్పిటల్ పాలవుతున్న ప్రజలు
- ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

నంద్యాల పట్టణంలోని నడిగడ్డ ప్రాంత కొళాయిలకు గత మూడు రోజులుగా మురికి నీరు సరఫరా అవుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అనారోగ్యంతో హాస్పిటల్ పాలయ్యారని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా ఇంచార్జి మౌలానాఅబ్దుల్ సలాం పేర్కొన్నారు. సోమవారం ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నంద్యాల నడిగడ్డలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాలలో మద్యం షాపులలో మద్యం బాగా దొరుకుతుందని, కానీ స్వచ్ఛమైన మంచినీళ్లు మాత్రం రావడం లేదన్నారు. ఇక్కడి ప్రజలు సమస్యలు నాయకులకు వివరిస్తే పట్టించుకొనే నాథుడే లేడని వాపోతున్నారని అన్నారు. సోమవారం ఉదయం కలుషిత నీరు తాగి నంద్యాల జిల్లా ఆస్పత్రిలో చాలామంది చేరారని తెలిపారు. వెంటనే నడిగడ్డకు స్వచ్ఛమైన నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఐయుఎంఎల్ నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి అబ్బాస్ కూడా కలుషిత నీటి సరఫరాపై అగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

క్రీడాకారులను అభినందిస్తున్న ఎంపిడిఒ

క్రికెట్ పోటీల్లో దొర్నిపాడు క్రీడాకారుల ప్రతిభ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : ఆడుదాం-ఆంధ్ర జిల్లా స్థాయి మహిళల క్రికెట్ పోటీలలో ఆళ్లగడ్డ నియోజకవర్గం దొర్నిపాడు మండలం కొండాపురం సచివాలయం పరిధిలోని క్రీడాకారులు ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సాధించారు. ద్వితీయ స్థానం సాధించిన మహిళా క్రీడాకారులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.వి.సుబ్బారెడ్డి సోమవారం అభినందించారు. అలాగే నియోజకవర్గం స్థాయిలో పురుషుల విభాగంలో కబడ్డీ, క్రికెట్లో ప్రథమ స్థానం సాధించారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్‌లో మహిళలు, పురుషుల విభాగంలో ద్వితీయ స్థానం సాధించారు. వాలీబాల్ పురుషుల విభాగంలో తృతీయ స్థానంలో గెలుపొందారు. కార్యక్రమంలో విస్తరణాధికారి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎపిడబ్ల్యుజెఎఫ్ డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శివరామయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయి క్రిష్ణ, ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్ మద్దయ్య యాదవ్, నియోజకవర్గ అధ్యక్షులు సర్వేశ్వర రెడ్డి లు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ 2024 డైరీని సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు వెంకటేశ్వర్లు, ఏపీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రామ చంద్రారెడ్డి, నరసింహారెడ్డి, మండల గౌరవాధ్యక్షులు ఎం. రఘురామిరెడ్డి, అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు వై.రఘురామిరెడ్డి, మధు, ప్రధాన కార్యదర్శి బాల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏపిడబ్ల్యుజెఎఫ్ డైరీ ఆవిష్కరిస్తున్న ఎంపిడిఒ శివరామయ్య, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ సాయి క్రిష్ణ తదితరులు

నూతన తహాశీల్దార్లు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - విలేకరులు

పాణ్యం తహాశీల్దార్‌గా అనంతపురం నుండి వచ్చిన ఫణి కుమార్ బాధ్యతలు చేపట్టారు. కార్యాలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. రైతు, రెవెన్యూ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు.

రుద్రవరం తహాశీల్దార్‌గా మురళీమోహన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ తాను చిత్తూరు అర్బన్ నుండి బదిలీపై ఇక్కడికి వచ్చానని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి సమస్యలు తలెత్తినా, ఇబ్బందులు ఎదురైనా ప్రజలు తెలియజేయాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

చాగలమర్రి తహాశీల్దార్‌గా వెంకటరమణమ్మ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న సుభద్రమ్మ చిత్తూరు జిల్లాకు బదిలీపై వెళ్ళారు. ఆమె స్థానంలో కడప జిల్లా బద్వేలు ఆర్‌డిఓ కార్యాలయంలో ఏఓగా విధులు నిర్వహిస్తున్న వెంకటరమణమ్మ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వెంకటరమణమ్మ తెలిపారు.

ఆత్మకూర్ తహాశీల్దారుగా కె. బాబు విధుల్లో చేరారు. చిత్తూరు జిల్లా నుండి ఆత్మకూరు మండల తహాశీల్దార్‌గా బదిలీపై వచ్చిన కే బాబు సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక సిబ్బంది ఈయనకు ఘన స్వాగతం పలికి పరిచయం చేసుకున్నారుఉ. పట్టణంలోని ప్రముఖులు సైతం నూతనంగా బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ బాబుకు స్వాగతం పలికారు.

పగిడ్యాల తహాశీల్దార్‌గా జీవి నాగేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. కడప జిల్లా నుంచి పగిడ్యాల తహాశీల్దార్‌గా బదిలీపై వచ్చారు. ఇక్కడ తహాశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న భారతి అనంతపురం జిల్లా గుత్తి మండలానికి బదిలీపై వెళ్లారు.

ప్యాపిలి తహాసీల్దార్‌గా ప్రతాప్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల బదిలీల్లో భాగంగా ఈయన అనంతపురం జిల్లా గుంతకల్ నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన చంద్రశేఖర్ వర్మ బదిలీపై కడప జిల్లా పెండ్లిమర్రికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్‌కు డిప్యూటీ తహసీల్దార్ మారుతి ఆర్ఐ సుధాకర్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

మహానంది తహాశీల్దారుగా బి.రామచంద్రుడు బాధ్యతలు చేపట్టారు. ఈయన కడప జిల్లా నుండి ఎన్నికల బదిలీల్లో భాగంగా మహానందికి వచ్చారు. మండల డిప్యూటీ తహాశీల్దార్ శ్రీనివాసులు నుండి ఆయన బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం క్షేత్రంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

కొలిమిగుండ్ల తహసీల్దార్‌గా సునీత బాయ్ బాధ్యతలు చేపట్టారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల బదిలీల్లో భాగంగా అనంతపురం జిల్లా నుంచి ఇక్కడికి వచ్చారు. ఇక్కడి తహసీల్దార్ ధోని ఆల్ ఫెండ్ చిత్తూరు జిల్లాకు బదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్‌కు డిప్యూటీ తహసీల్దార్ నాగార్జున రెడ్డి, వీఆర్వోలు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

జగన్‌కు గుణపాఠం తప్పదు : టిడిపి

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

మాట్లాడుతున్న రాష్ట్ర బీసీ నాయకులు

రాష్ట్రంలో జరగనున్న ఎన్నికలలో జగన్‌కు బీసీ కులాలు తగిన గుణపాఠం చెబుతాయని టిడిపి రాష్ట్ర బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ తిరుపాలు బాబు పేర్కొన్నారు. శ్రీశైలం నియోజకవర్గం శ్రీశైలం మండలం సుండిపెంటలో స్థానిక రెడ్ల కళ్యాణ మండపము నందు సోమవారము శ్రీశైలం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జయహో బీసీ కార్యక్రమంలో భాగంగా పలువురు బీసీ నాయకులు మాట్లాడారు. గత ప్రభుత్వంలో బీసీ కార్పొరేషన్లు ఎత్తివేసి బీసీలకు జగన్ మోహన్ రెడ్డి తీరని అన్యాయం చేశారని, బీసీలకు సబ్సిడీ రుణాలు లేకపోవడంతో యువత రోడ్డున పడ్డారన్నారు. బీసీలో ఎక్కువగా టీడీపీలో ఉన్న వారే అనే భావనతో బీసీలను అణ గదొక్కే పనిలో జగన్ ఉన్నారన్నారు. జగన్ రెడ్డి ఎన్ని బస్సు యాత్రలు చేసినా ఎన్ని సిద్ధం కార్యక్రమాలు పెట్టిన బీసీలు మాత్రము ఓట్లు వేయడానికి సిద్ధంగా లేరన్నారు. ఐదు సంవత్సరాలు బీసీ కార్పొరేషన్‌లో చైర్మన్‌లను తొలగించి దాదాపు 53 కార్పొరేషన్లో ఎత్తి వేయడం జరిగిందన్నారు. బీసీలపై అక్రమ కేసులు పెట్టడం, పలు రకాలుగా ఇబ్బంది పెట్టారన్నారు. రాబోవు ఎన్నికల్లో జగన్కు ఓటుతో బీసీలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మహానంది రాష్ట్ర ఉరువ కురువ సంఘం నాయకులు, శివప్రసాద్ నంద్యాల పార్లమెంటు కురువ సాధికారిక సంఘం నాయకులు, టీజీ వెంకటేశ్వర్లు సాధికారిక సంఘం జిల్లా అధ్యక్షులు, స్థానిక టీడీపీ నాయకులు శ్రీశైలం రమణ, రామసుబ్బారెడ్డి, కాతారామిరెడ్డి, మీనిగా శ్రీను లింగాల గట్టు సుబ్బారాయుడు, శ్రీను, వాల్మీకి సంఘం నాయకులు నల్లబోతుల మల్లికార్జున, జనసేన నాయకులు కురువ వెంకట్, నాగసాయి తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల డిమాండ్ల సాధనకు 8న విజయవాడ : సిఐటియు

బేతంచర్ల : వినతి పత్రం ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి - బేతంచర్ల

పేద ప్రజలకు అన్ని వేళల్లో ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యం తదితర డిమాండ్లను పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య, ఆశ వర్కర్ యూనియన్ పట్టణ కార్యదర్శి నాగేంద్రమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బేతంచెర్ల మండల కేంద్రంలోని గౌరీపేట ఆరోగ్య ఉప కేంద్రం నందు డాక్టర్ గాయత్రికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని నాయకులు సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. ఆశ వర్కర్లకు కనీస వేతనం ఇవ్వకపోగా పని భారం పెంచడం సరికాదన్నారు. ఆశ వర్కర్లకి ప్రభుత్వ సెలవులు సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఎన్నిసార్లు ప్రభుత్వానికి విన్నవించుకున్న ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. ఇల్లు లేని ఆశ వర్కర్లకు ప్రభుత్వమే ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలని,కరోనా కోవిడ్ కాలంలో చనిపోయినటువంటి ఆశ వర్కర్ల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేసియా చెల్లించాలన్నారు. ఆశ వర్కర్లపై ప్రభుత్వము వ్యవహరి స్తున్న నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఈనెల 8వ తేదీ చలో విజయవాడ కార్యక్రమం తల పెట్టామని అందుకు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు రామేశ్వరి, సంధ్యారాణి, లక్ష్మీదేవి, రమాదేవి, నసీమా రాజమ్మ పుష్పావతి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు. **పగిడ్యాల :** ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారానికి ఈ నెల 8న చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే భాస్కర్ రెడ్డి తెలిపారు.ఈ మేరకు పగిడ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారి డాక్టర్ మోహన్‌కు సిఐటియు ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తల వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆశ వర్కర్లకు పని భారాన్ని తగ్గించి కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సెలవులు రిటైర్మెంట్ గ్రూప్ ఇన్సూరెన్స్‌లు కల్పించాలని, ఆశలకు ప్రభుత్వ పథకాలు అమలయ్యే విధంగా చూడాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి రిటైర్మెంట్ చేయాలన్నారు.

పగిడ్యాల : వైద్యాధికారికి వినతిపత్రం ఇస్తున్న ఆశా కార్యకర్తలు

హామీలు అమలు చేయాలి

5వ పేజీ తరువాయి.. సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం మండల విద్యాధికారి సోమశేఖర్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. **ఆత్మకూర్:** మధ్యాహ్న భోజనం కార్మికులకు రూ.10 వేలు వేతనం ఇవ్వాలని సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యక్షులు రణధీర్, ఏపీ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ నాయకురాలు శంషాద్ బి, ముబారక్‌లు అన్నారు. పట్టణంలోని ఎంఈఓ కార్యాలయం దగ్గర మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎంఈఓ జానికిరాముకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థుల సంఖ్యను పెంచ డానికి పిల్లలకు రుచికరమైన ఆహారం అందించాలనే ఉద్దేశంతో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిందన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలి ప్రతినెల 5 తేదీ లోపల వేతనాలు బిల్లులు ఇవ్వాలని కోరారు. **నందికొట్కూరు టౌన్ :** మధ్యాహ్న భోజనం పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి మధ్యాహ్నం భోజన కార్మికుల సంఘం నాయకురాలు మల్లేశ్వరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.భాస్కర్ రెడ్డి, నాయకులు టి.గోపాలకృష్ణ మాట్లాడారు. గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని, మార్కెట్లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు రూ 20 లకు పెంచాలని తదితర సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. **కొత్తపల్లి :** మధ్యాహ్నం భోజనం కార్మికులకు 10 వేల రూపాయల వేతనం ఇవ్వాలని మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం మండల అధ్యక్షురాలు నాగేశ్వరమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు డిమాండ్ చేశారు. కొత్తపల్లి మండల విద్యాశాఖ అధికారి శ్రీరాములుకు మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థుల సంఖ్యను పెంచడానికి పిల్లలకు రుచికరమైన ఆహారం అందించాలనే ఉద్దేశంతో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించింది అన్నారు. మంచి లక్ష్యాలతో ప్రారంభించిన ఈ పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నీరు కారుస్తున్నాయన్నారు. అధికారంలోకి వస్తే మధ్యాహ్నం భోజనం కార్మికులకు పదివేల రూపాయలు ఇస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాగ్దానం చేసి ఐదు సంవత్సరాలు కావస్తున్న ఇచ్చిన ఇవ్వడం లేదన్నారు. పెరిగిన ధరలతో కేవలం మూడు వేల రూపాయల వేతనంతో కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా ఉందన్నారు. ప్రమాద బీమా సౌకర్యం కల్పించి వంట చేసేటప్పుడు అగ్ని ప్రమాదానికి గురి అయితే నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ సౌకర్యం కల్పించి ఈ పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదని సంవత్సరానికి రెండు జతల యూనిఫామ్ ఇవ్వాలని వారు కోరారు. మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకురాలు రమాదేవి, జల్లి లక్ష్మీదేవి, ఆనందమ్మ, రాణమ్మ, చెన్నమ్మ, మంగమ్మ, లింగమ్మ, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

ఆత్మకూర్: అధికారికి వినతి పత్రం ఇస్తున్న నాయకులు

బేతంచెర్ల : వినతి పత్రం ఇస్తున్న సిఐటియు నాయకులు

మాట్లాడుతున్న బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి

దైవ సేవకులకు ప్రభుత్వం చేయూత

- ఆత్మీయ సమ్మేళనంలో శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

దైవ సేవకులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక చేయూతనిస్తోందని ఎపి శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అన్నారు. నందికొట్కూరు పట్టణంలోని కె.వి.ఆర్ గార్డెన్స్ నందు సోమవారం నియోజకవర్గ దైవ సేవకుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త డాక్టర్ సుధీర్ దార, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన మోహన్ రెడ్డి ఏ ప్రభుత్వం చేయని విధంగా ఆయా సంఘాలలో (ప్రార్థన మందిరాలలో) సేవ చేస్తున్న సంఘ కాపరులకు ప్రతి నెల రూ. 5 వేల గౌరవ వేతనం అందిస్తున్నారని అన్నారు. క్రైస్తవ సంఘాల్లో నెలకొన్న సమస్యలను ప్రతి గ్రామానికి తిరిగి, వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ ప్రతిపక్షాలు శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దార సుధీర్‌లపై చేస్తున్న దుష్ప్రచారాలను సేవకులు అందరూ గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సెక్రటరీ వై. జోసెఫ్, క్రిస్టియన్ మైనార్టీ రాష్ట్ర సెక్రెటరీ రవికుమార్, జోనల్ ఇన్చార్జి జాన్సన్ పాల్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ జయ కాంత్, జిల్లా అధ్యక్షులు హెంబ్రీ బాబు, నంద్యాల జిల్లా శాప్ కో-ఆర్డినేటర్ రవికుమార్, ఎబినేజర్ చర్చి యాకోబు, నియోజకవర్గ ఎస్సీ సెల్ రామక్రిష్ణ, నందికొ ట్కూరు జోనల్ ఇన్చార్జి ప్రభుదాసు, మౌంట్ ఆలీవ్ చర్చి పాస్టర్ రాజేష్, జాన్ క్రీసోస్టమ్, ఇమ్మనియేలు, కౌన్సిలర్ చిన్నరాజు , లాలు ప్రసాద్ పాల్గొన్నారు.

పంట నమోదు ప్రక్రియను పరిశీలించిన ఏ డి ఏ

పంట నమోదు తప్పనిసరి : ఏడిఏ

ప్రజాశక్తి - పాములపాడు

రైతులు తమ పంటలను తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని ఆత్మకూరు ఏడిఏ బి ఆంజనేయ సూచించారు. చెలిమిల్ల గ్రామంలో పంట నమోదు ప్రక్రియపై ఆత్మకూరు ఏడిఏ సోమవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రైతులకు ఆయన పలు సూచనలు చేశారు. పంట నమోదు అనుసరించే ప్రభుత్వం బీమా, విత్తనాలు, రుణాలు, తదితర వాటిని రైతులకు అందిస్తుందన్నారు. సర్పంచ్ చంద్రారెడ్డి, ఏఈఓ సాయి, విహెచ్ఏ విజయ్, నారాయణరెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, బాదర్ల పాల్గొన్నారు.

వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్‌గా శ్రీనివాసరెడ్డి

ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం సంతకం చేస్తున్న శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - పగిడ్యాల

పగిడ్యాల వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా గణపురం గ్రామా నికి చెందిన పర్వత గారి శ్రీనివాసరెడ్డి సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. గత నాలుగు పార్టీ కోసం పార్టీ విజయం కోసం అహర్నిశల కృషి చేశానన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల లో వైఎస్ఆర్సిపి పార్టీ విజయం కోసం కృషి చేస్తానన్నారు. వైసిపికి చేసిన సేవలను గమనించిన శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అభిమానాన్ని చురగొన్నందుకే నాకు పగిడ్యాల సొసైటీ చైర్మన్ బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి ఎప్పటికి రుణపడి ఉంటానని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ తరఫున రైతులకు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పగిడ్యాల సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న, సొసైటీ సీఈవో ఖాజ ముద్దీన్, సొసైటీ డైరెక్టర్ దివాన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

పగిడ్యాల ఎంపిడిఓగా కవిరాజు

ప్రజాశక్తి - పగిడ్యాల

ఎంపీడీవో కవిరాజుతో సిబ్బంది

పగిడ్యాల మండల అభివృద్ధి అధికారిగా కవిరాజు బాధ్యతలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల బదిలీలో భాగంగా ఎంపీడీవో కవి రాజు బదిలీపై వచ్చారు. అనంతపురం జిల్లా ముదిగుబ్బ మండలం నుంచి పగిడ్యాల మండలానికి బదిలీపై వచి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీవో విధులు నిర్వహిస్తున్న వెంకటరమణ అనంతపురం జిల్లా సింగనమల్లె మండలానికి బదిలీపై వెళ్లారు.

సంక్షేమం కాదు.. సంక్షోభ రాష్ట్రం : మాజీ ఎమ్మెల్యే

భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

సంక్షేమం ముసుగులో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టారని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి విమర్శించారు. సోమవారం మండలంలోని పలుకూరు గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం రెండవ రోజు మాజీ ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పన్నుల బాదుడుతో రాష్ట్ర ప్రజల రక్తం పీల్చుతున్న మాయగాడు జగన్ రెడ్డి అని విమర్శించారు. జగన్ పాలనలో అన్న క్యాంటీన్, పండుగ కానుక, పెళ్లి కానుక, చంద్రన్న భీమా, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు సబ్సిడీలు, దళిత, బిసిలకు చెందిన దాదాపు 100కు పైగా సంక్షేమ పథకాలు రద్దు చేశారని తెలిపారు. రెండు నెలల్లో జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు రద్దు చేయబోతున్నారని తెలిపారు. 10 రూపాయలు ఇచ్చి 100 రూపాయలు కొట్టేయడమే జగన్ స్పెషాలిటీ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అంబాల రామకృష్ణారెడ్డి, టిడిపి నాయకులు చల్లా మద్దిలేటి, వల్లెపు శంకర్, రాం పుల్లయ్య యాదవ్, బాలు, నాగేశ్వరరావు, జనసేన నాయకులు భాస్కర్, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. **డోన్ :** టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలు అందిస్తామని డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం మన్నే భరత్ రెడ్డి అన్నారు. సోమవారం డోన్ పట్టణంలో 23వ వార్డు నందు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం మన్నే భరత్ రెడ్డి,రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి మాట్లాడారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ ద్వారా ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు రూ.1500, తల్లికి వందనం తదితర పథకాల వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు, డోన్ పట్టణ టిడిపి బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నీలం ప్రభాకర్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు. **పగిడ్యాల :** పగిడ్యాలలో భవిష్యత్తు గ్యారెంటీ బాబు ష్యూరిటీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గిత్త జయ సూర్య మాట్లా డారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రం అధోగతి పాల అయిం దన్నారు. రాష్ట్రం అభివద్ధి చెందాలన్నా రాష్ట్ర భవిష్యత్తు మారాలన్న నారా చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రిగా రావాల్సిందే అన్నారు. గ్రామంలో ఎస్సీ కాలనీలో ఇంటింటా తిరిగి టిడిపి ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు వాసు రెడ్డి, వగిలి శ్రీనివాసులు, శేఖర్, పాండు, షాతన్ బాబు, శ్రీను, వెంకటేశ్వర్లు, బాబు, శివన్న, హనుమన్న, నాగేంద్ర, లింగన్న, గిడ్డయ్య, శీను, ఎల్ల స్వామి, మచ్చ శ్రీనివాసులు, ఎల్లయ్య, ముత్తు, రాముడు, చిట్టిబాబు, రాముడు, గోవిందు, రాజు, విజయ్, స్వాములు, మేకల శ్రీను, మాండ్ర పురుషోత్తం రెడ్డి, జమీల్ భాష, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేస్తున్న మన్నే భరత్ రెడ్డి

పగిడ్యాల : కరపత్రాలను అందజేస్తున్న టిడిపి నాయకులు

ప్రత్యేక దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు సాధించాలి : జిసిడిఓ

ప్రజాశక్తి - కొత్తపల్లి

ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిసిడిఓ సువర్చల తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన కొత్తపల్లి ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. ముందుగా పాఠశాల విద్యార్థులతో కలసి చదువు గురించి, జరగబోయే ప్రాక్టికల్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లా డుతూ విద్యార్థులకు విద్యను అందించే ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు అనుగుణంగా విద్యను బోధించాలి అన్నారు. ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక దృష్టి సారించి ఉత్తమ ఫలితాలను రాబట్టే విధంగా చూసుకోవాలి అన్నారు. త్వరలో జరగనున్న ఇంటర్, టెన్త్ పబ్లిక్ పరీక్షలకు విద్యార్థినిలను సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు తెలిపారు. ఉపాధ్యాయులు 100% ఉత్తీర్ణత సాధించే విధంగా చూసుకోవాలన్నారు. ఇప్పటి నుంచి విద్యార్థులు ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేసుకుని చదవాలి అన్నారు. అన ంతరం భోజనశాలకు వెళ్లి భోజనం పరిశీలించి బాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణా భాయి ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న జిసిడిఓ

మల్లన్నకు వెండి రథోత్సవం

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు సోమవారం నాడు వెండి రథోత్సవం నిర్వహించారు. లోక కళ్యాణం కోసం దేవస్థానం నిర్వహించే పూజల్లో భాగంగా ప్రతి సోమవారం స్వామి అమ్మ వాళ్లకు వెండి రథోత్సవ కార్యక్ర మం నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగానే వెండి రథోత్సవాన్ని అలం కరించి స్వామి అమ్మ వాళ్ళ ఉత్సవమూర్తులను వెండి రథం పై ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత ఆలయ ప్రాంగణంలో వేదమంత్రాల మధ్య ప్రదక్షణలో నిర్వహించిన్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు.

వెలుగోడు తహాశీల్దార్‌గా విజయకుమారి

ప్రజాశక్తి - వెలుగోడు

వెలుగోడు తహాశీల్దార్‌గా విజయకుమారి సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆమె మాట్లాడుతూ కడప జిల్లా పులివెందుల నుండి బదిలీ లో బాగంగా వెలుగోడు కు వచ్చారని తెలిపారు. వెలుగోడుకు డీటీ గా వచ్చి ఇంచార్జ్ తహాశీల్దారుగా విధులు నిర్వహించిన నారాయణ రెడ్డి ప్రస్తుతం వెలుగోడు డిటిగా కొనసాగుతున్నారని అన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు : సిఐ

ప్రజాశక్తి నందికొట్కూరు

గ్రామాల్లో ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని నందికొట్కూరు అర్బన్ సిఐ ప్రకాష్ కుమార్ హెచ్చరించారు. మండల పరిధిలోని మల్యాల గ్రామంలో అర్బన్ సి ఐ ప్రకాష్ కుమార్ ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో గ్రామాల్లో వర్గ విభేదాలు, రాజకీయ కక్షలు లేకుండా ప్రతి ఒక్కరు సోదర భావంతో మెలాగాలన్నారు. చిన్న చిన్న సమస్యలను పెంచుకొని కక్షలు పెట్టుకొని గొడవలకు పాల్పడకూడదని పేర్కొన్నారు. ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయని గ్రామాల్లో ప్రజలందరూ సమానంగా కలిసి మెలసి జీవించాలని సమస్యలు ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. అంతే కాకుండా గ్రామాల్లో బెల్ట్ షాపులు, నాటుసారా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సి ఐ తో పాటు ఎస్ ఐ హుస్సేన్ , సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నందికొట్కూరు సిఐ ప్రకాష్ కుమార్

పోస్ట్ కార్డ్ ఉద్యమంలో డోన్ యుటిఎఫ్ నాయకులు

ఒపిఎస్‌ను సాధనకు పోస్ట్‌కార్డ్ ఉద్యమం : యుటిఎఫ్

ప్రజాశక్తి-డోన్

యుటిఎఫ్ ఆధ్వర్యంలో సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను అమలు చేయాలని మెనిఫెస్టోల్లో చేర్చాలని పోస్ట్ కార్డుల ద్వారా ఉద్యమం చేస్తున్నట్లు యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.వెంకట సుబ్బారెడ్డి తెలిపారు. సోమవారం డోన్ పట్టణంలోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన వోట్ ఫర్ సిపిఎస్‌పై పోస్ట్ కార్డ్ ఉద్యమంలో భాగంగా అన్ని రాజకీయ పార్టీలకు మెనిఫెస్టోల్లో చేర్చాలని డిమా ండ్ చేస్తూ పోస్ట్ కార్డ్‌లను పోస్ట్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బివై.సుబ్బారాయుడు,మండల ప్రధాన కార్యదర్శి గోపాల్,గౌరవాధ్యక్షులు సంజీవరెడ్డి,ఆర్థిక కార్యదర్శి సుమన్,సీనియర్ ఉపాధ్యాయులు లక్ష్మయ్య,లక్ష్మీ కాంత రెడ్డి,సురేష్,లీలావతమ్మ,రాధ,అల్లిపిర,భూ కాంతరెడ్డి,మధుసూదన్ రెడ్డి,మద్దిలేటి, జయసుబ్బారాయుడు,శివన్న,ఆదినారాయణ, లక్ష్మీ ప్రభావతి,సుబ్బరామయ్య,హుస్సేన్ భాను, మునిరాజు,ప్రసాద్ రావు,కలాం,మహేష్, అల్లిపీరా తదితరులు పాల్గొన్నారు.

చెంచు గర్భిణులకు ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - ఆత్మకూర్

చెంచు గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు స్కానింగ్ ఉచితంగా డాక్టర్ రాయుడు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆత్మకూరు నందు మెడికల్ సూపర్నెంట్ డాక్టర్ రాయుడు ముఖ్య అతిథి డాక్టర్ మరూఫ్ ఆసియా ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ అధ్యక్షతన డాక్టర్ లక్ష్మి ప్రసన్న బాయ్, డాక్టర్ ప్రతాప్ కల్లూరి పెద్ద మస్తానయ్య సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్, సరోజమ్మ నర్సింగ్ ఆఫీసర్ గర్భవతులకు పౌష్టికమైన ఆహారాన్ని ఏ విధంగా తీసుకోవాలి తెలియజేశారు. డాక్టర్ మరూఫ్ ఆసియా మాట్లాడుతూ చెంచు గర్భిణులు ఉచితంగా నిర్వహించబోయే ప్రతి క్యాంపును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం డాక్టర్ లక్ష్మి ప్రసన్న, డాక్టర్ ప్రతాప్ సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ కల్లూరి పెద్ద మస్తానయ్య తదితరులు మాట్లాడారు.

మాట్లాడుతున్న ఆత్మకూర్ మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ ఆసియా